
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఏలూరు | సంపుటి:01 | సంచిక:77 | బుధవారం | మార్చి 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada,Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# సన్నగిల్లుతోంది సనాతన ధర్మం..





(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

-అన్నదాన ప్రభువుకే ఆత్మ రక్షణ లేక పోయే...
-ఆంక్షల పేరుతో ఆశ్రమాలు కూలుస్తుంటే..
-అడవిలో అన్ని సౌకర్యాలు ఇచ్చారు..
-ఎంపీ నిధులతో నిర్మాణాలు చేశారు..
-ఈ నాడు అవి అడ్డంకి అయ్యయని తొలగింపు..
-అన్నదానానికి కేరాఫ్ అడ్రెస్ ఆ ఆశ్రమం...
-నల్లమల అభయారణ్యం లో నశించి పోయిన నాగరికత...
-టైగర్ ఫారెస్ట్ అయితే తొలినాళ్ళలో తొందర లేదు..
-కరెంట్ ఇచ్చారు ..రోడ్లు వేశారు...
-ప్రభుత్వ బస్ లున్నాయి..పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతాయి...
-నాడు లేని ఆంక్షలు నేడెలా వచ్చాయి..
-అంతరిస్తున్న అపార సంపదను అడ్డుకోలేరు...
-ఆశ్రమాలుంటే అడ్డంకులు వస్తాయా...
ఇదేనా అడవి నీతి కథ...
-కాశినాయన నీ పైనే ఈ కశి ఎందుకు...
-కడుపు నిండా అన్నం పెట్టడమే పాపమా...
-ఈ కలికాలం లో ఇంత కఠినత్వమా..
-నాయనా ఓ కాశిరెడ్డి ఇక లేవు ఇక్కడ మరుగుదొడ్లు
-ఏమిటా కఠిన చట్టాలు ...
ఎందుకింత కానీ కాలం...

2

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం




- కూటమి పాలనలో వ్యవసాయంపై దారుణ నిర్లక్ష్యం
- రాష్ట్రంలో తగ్గిన పంట విస్తీర్ణం
- పంట నష్టపోయిన రైతులకు మొండిచేయి
- ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు
- రైతులకు పెట్టుబడి సాయం లేదు
- పండించిన పంటలకు దక్కని గిట్టుబాటు ధరలు
- రైతన్నల ఉసురు పోసుకుంటున్న కూటమి సర్కార్

-ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:

రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్ లో ఆమె మాట్లాడుతూ" అడుగడుగునా రైతులను మోసం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు పెట్టుబడి సాయం లేదు, మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతన్నలు కుదేలవుతున్నా ఈ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. శాసనమండలిలో మంగళవారం వ్యవసాయంపై జరిగిన లఘు చర్చల్లో రైతున్నల పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య దోరణి బయటపడింది. రైతులను ఆదుకోవడంలో, అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం దారుణంగా విఫలమయ్యింది. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు మేనిఫేస్టోలో చాలా స్పష్టంగా అన్నదాత సుఖీభవ పేరుతో పెట్టుబడి సాయంగా ప్రతి రైతుకు ఏటా రూ.20 ఇస్తామని చెప్పారు. దానిలో ఆరువేల రూపాయలు కేంద్రం ఇస్తుంది, మిగిలిన రూ.14 వేలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇస్తామని ఎక్కడా చెప్పలేదు. ఇప్పుడు తాజాగా బడ్జెట్లో కేటాయింపుల్లో కేంద్రం ఇచ్చే దానితో కలిపి అని చెప్పడం రైతులను మోసం చేయడమే.రాష్ట్రంలో రైతుల స్థితి ధైన్యంరాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఎక్కడా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మరోవైపు పంట నష్టపోయిన సందర్భంలో రైతులను ఆదుకునే చర్యలు ఎక్కడా కనిపించడం లేదు. ఒకవైపు ప్రకృతి ప్రతికూలత, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రెండు విధాలుగా రైతులు నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వం కాలనాగులా రైతులను కాటేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు కావొస్తోంది. పంట విస్తీర్ణం 86 లక్షల ఎకరాల నుంచి 70 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. దీనిలో తుఫానులు, వరదలు, కరువు వల్ల మరో పదిలక్షల ఎకరాల్లో సాగు దెబ్బతిన్నది.

మిగతా 2లో



2

## లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించం

-మహిళల రక్షణకు శక్తి యాప్ తెచ్చాం, పోలీసులు అప్రమత్తంగా లేకపోతే చర్యలు
-ఈగల్ వ్యవస్థతో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం
-రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం
-నా రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదు
-గత ఐదేళ్లు అసెంబ్లీలో బూతులు విన్నాం,ఇప్పుడు ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం
-శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ:నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు.పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు.నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.

## మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ:మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు మహా కుంభమేళా నుంచి తీసుకువెళ్లిన పవిత్ర జలాన్ని అందించారు. నరేంద్ర మోదీ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవిత్ర జలంతో పాటు పలు బహుమతులను అందజేశారు. అనం తరం మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు.అంతకుముందు, మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గోలంతో నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామ్ గోలం పేరు మీద ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను వారు సందర్శించారు. ఇరువురు ప్రధానులు గార్డెన్‌లో చెరొక మొక్క నాటారు. అమ్మ పేరిట మొక్క నాటినట్లు నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.



ఈ ఏడాది జూలై 4 నుండి 8 వరకు టంపా (ఫ్లోరిడా, USA)లో జరగనున్న 8వ అమెరికా తెలుగు సంబరాలలో పాల్గొనడానికి సీనియర్ జర్నలిస్టు కొల్లు అంకబాబు ను NATS చైర్మన్ పి. మదన్మోహన్ మరియు శాంతి మంగళవారం జర్నలిస్ట్ కొల్లు అంకబాబు నివాసానికి వెళ్లి ఆహ్వానించారు

## అమరావతి అప్పులపై చంద్రబాబు పచ్చి అబద్దాలు

**తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కారుమూరి వెంకటరెడ్డి**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-



అమరావతి రాజధాని నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నవి పచ్చి అబద్దాలేననే విషయం బట్టబయలు అయ్యిందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరి వెంకటరెడ్డి అన్నారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అమరావతి కోసం కేంద్రం రూ.15వేల కోట్లు ప్రపంచబ్యాంక్ ద్వారా ఇప్పిస్తోందని, ఇది పూర్తి గ్రాంట్ అంటూ ఇప్పటి వరకు చేసిన వాదనలు పూర్తి అవాస్తవాలేనని తేలిపోయింది.

మిగతా 2లో

ప్రజాభూమి

## కిష్టిపురంలో తాగునీటి బోరుకు మరమ్మత్తులు

ప్రజాభూమి పలాస:
పలాస మండలం లక్ష్మీపురం పంచాయతీ కిష్టిపురం గ్రామంలో పాడైన బోరుకు మరమ్మత్తులు చేశారు గ్రామానికి ఉన్న ఒక్క బోరు వాడవడంతో ప్రజల తాగునీటికీ ఇబ్బంది పడ్డారు కోటము నాయకులు సర్పంచ్ సెక్రెటరీ తెలియజేశారు అధికారులు స్పందించి బోర్వెల్ సాంకేతిక నిపుణుడు జగదీశ్ ఆధ్వర్యంలో సమన్య పరిష్కరించి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా



చేశారు కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సాయి సంతోష్ రావు నాయుడు కృష్ణంరాజు విజయ్ బాబురావు తులసి రావు ఆనందరావు ఢిల్లీ ముకుందరావు నాగరాజు పాల్గొన్నా

# సన్నగిల్లుతోంది సనాతన ధర్మం..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

సనాతన ధర్మం అంటే శాశ్వతమైన ధర్మం, అంటే ఆది లేనిది, అత్యంత పురాతనమైనది. ఇది హిందూ మతం యొక్క మరో పేరు. సనాతన ధర్మం, మంచి ప్రవర్తన, సార్వత్రిక ప్రవర్తన, సామాజిక వర్గీకరణ యొక్క భావనలను కలిగి ఉంటుంది. సనాతన ధర్మం, మతాలతో, కులాలతో సంబంధం లేదు. సనాతన ధర్మం, ఆత్మ (స్వయం)గా ఒకరి ఆధ్యాత్మిక (రాజ్యాంగ) గుర్తింపు ప్రకారం నిర్వహించబడే విధులు మరియు ప్రతి ఒక్కరికీ ఒకే విధంగా ఉంటాయి. సనాతన ధర్మం, 'వసుధైక కుటుంబం' మరియు "సర్వేజనా సుఖినోభ వంతు" అనే ఆలోచన ప్రక్రియ దీనికి మూలాలు. సనాతన ధర్మం, నిజాయితీ, ప్రాణులకు హాని కలిగించ కుండా ఉండటం, స్వచ్ఛత, సద్భావన, దయ, సహనం, ఆత్మనిగ్రహం, దాతృత్వం మరియు సన్యాసం వంటి సద్గుణాలను ప్రోత్సహిస్తుంది. సనాతన ధర్మం గొప్పతనం ఏమిటంటే, ఇది శాశ్వతమైన విధుల సమితిని నిర్దేశిస్తుంది. ఇది కులం, తరగతి, శాఖతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తికి ఒకే విధంగా ఉంటుంది. సనాతన ధర్మం ప్రకారం, ప్రతి ఒక్కరికీ ఒకే విధంగా ఉండే విధులు ఉన్నాయి. సనాతన ధర్మంలో నిజాయితీ, స్వచ్ఛత, సద్భావన, దయ, ఓర్పు, సహనం, స్వీయ నిగ్రహం, దాతృత్వం వంటి సద్గుణాలు ఉన్నాయి. సనాతన ధర్మం ప్రకారం, ప్రాణులకు హాని కలిగించ కుండా ఉండటం ముఖ్యం. సనాతన ధర్మం యొక్క మూలాలు హిందువుల పురాతన గ్రంథమైన వేదాల వరకు వెళ్తాయి. సనాతన ధర్మం ప్రకారం, బ్రహ్మ అనేది ఒక అత్యున్నత వాస్తవికత లేదా ప్రతిదాని వెనుక ఉన్న అంతర్లీన దైవిక అస్తిత్వం. సనాతన ధర్మం ప్రకారం, సమతుల్యమైన మరియు అర్థవంతమైన ఉనికికి మార్గం సాధించడానికి ధర్మం అవసరం. ఇంతటి గొప్పటి విశిష్టత కలిగి సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా అన్నామో రామచంద్ర అనే అభాగ్యులకు అడగకుండానే ఆకలి తీర్చుతూ అపన్నులకు అండగా నిలుస్తూ నల్ల మల అభయారణ్యం లో అద్భుతమైన కట్టడాలతో అభివృద్ధి చెందుతున్న శ్రీ అవదూత కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో అక్రమ కట్టడాలంటూ అటవీశాఖ అధికారులు చేస్తున్న అరాచకం సనాతన ధర్మ పరిరక్షకుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయి.

"అన్నపూర్ణే సదాపూర్ణే
శంకర ప్రాణవల్లభే
జ్ఞాన వైరాగ్య సిధ్యార్థం
భిక్షాణా దేహికా పార్వతి
మాతా చ పార్వతీ
దేవి పితా దేవో మహేశ్వరః
బాంధవః శివభక్తాశ్చ
స్వదేశో భువనత్రయమ్"

హిందూ మతంలో ఆహారాన్ని పవిత్రంగా భావిస్తారు మరియు దానిని తీసుకునే ముందు ప్రార్థనలు చేస్తారు. అందుకే ఈ ప్రార్థనను మనం ఆహారం తీసుకునే ముందు జపిస్తారు. ఇక్కడ కూడా, ఆహారం మానవ జన్మ యొక్క అంతిమ లక్ష్యం, అంటే వైరాగ్యం, నిర్లిప్తత ద్వారా సాధించబడిన మోక్షం, జ్ఞానం లేదా విముక్తికి ఒక మార్గంగా మాత్రమే పరిగణించబడుతుందని గమనించడం ముఖ్యం. శరీరంలోని ఐదు పొరలలో అన్నం (ఆహారం) యొక్క ప్రాముఖ్యతను గుర్తించే వ్యక్తి ప్రాపంచిక ప్రక్రియలో జీవితాన్ని తీసుకువెళ్లడానికి సహాయం చేస్తాడు మరియు తరువాత బ్రహ్మ, అంతిమ వాస్తవికత, దేవుడు లేదా ఆత్మను గుర్తించడానికి ప్రయత్నిస్తాడు.

ఈ శ్లోకం శ్రీ ఆది శంకరాచార్యులు రచించిన శ్రీ అన్నపూర్ణ స్తోత్రంలో భాగం. ఇంతటి పరమార్థం ఉన్న పరమాన్న భోజనాన్ని సమయం సందర్భం ,కుల మత వర్గ భేదాభిప్రాయాలు లేకుండా అభయారణ్యం లో అన్నదానం నిరంతరం కొనసాగుతూనే వుంటుంది. ఇక్కడ సనాతన ధర్మానికి మూలమైన గోవులు వేల సంఖ్యలో ఉంటాయి.హిందువులకు ఆవు ఆరాధ్యమైనది. ఆవులో సకల దేవతలు ఉంటారని పురాణాలు చెపుతున్నాయి. ఆవు పాదాల్లో పిత్రుదేవతలు, అడుగుల్లో అకాశ గంగ, స్థనాలలో చరుర్వేదాలు పాలు పంచామృతాలు, కడుపు కైలాసం, ఇలా ఒక్కొ భాగంలో ఒక్కో దేవతకు నివాసం. అందుకే గోమాతకు ప్రధక్షిణం చేస్తే సకల దేవతలకు ప్రదక్షిణం చేసినంత ఫలితం వస్తుందని ప్రదక్షిణలు చేస్తుంటారు. పూజలు చేస్తుంటారు. గోవు నుండి లభించే పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రం లలో ఎన్నో ఔషధ గుణాలున్నా యని ప్రతీతి. గోవు పాలు, పెరుగు, నెయ్యి వీటి యొక్క పోషక విలువలు, ఆరోగ్య గుణాలు అందరికి తెలిసినదే. తల్లుల వద్ద పాలు లేని చిన్న పిల్లలకు ఆవు పాలే శరణ్యం. ఆహారంగానే కాకుండా అరాద్యంలోను అనగా పూజ పునస్కారాలలోని వీటి ప్రాశస్త్యం తెలియని వారుండరు. అలాగే ఆవు పేడతో పూజా స్థలంలో అలికి ముగ్గు పెట్టి పూజా కార్యక్రమం మొదలెడతారు. సకల దోష నివారణకు ఆవు పంచితాన్ని ఇంటా బయట చల్లు తారు. ఇది హిందువుల ఆచారం.ఇలాంటి కార్యక్రమాలు అనునిత్యం అక్కడ జరుగుతూ ఉంటాయి. పులులు సంచరిస్తాయి అని అంటున్న ఆ అభయారణ్యం లో ఆవులు స్వేచ్ఛగా తిరుగుతూ అన్నదాన సత్రానికి దగ్గరలో కాశిరెడ్డినాయన ఆశ్రమ పరిధిలో ఉంటాయి. ఇంతటి విశిష్టత ఉన్న అవదూత కాశినాయన ఆశ్రమం రెండు దశాబ్దాల క్రితం వైఎస్సార్ జిల్లా లో ఉంది. ఈ ఆశ్రమం పూర్తిగా నల్లమల టైగర్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉంటుంది. శ్రీ అవధూత మరణాంతరము నర్సాపురం కు కాశి నాయన మండలం గా ప్రభుత్వం పేరు పెట్టడం జరిగింది. ఆనాటి నుండి అనేక మంది భక్తులు ,దాతల సహకారంతో ఆయన సమాధి,చుట్టు ఎంతో అభివృద్ధి చెందడం జరిగింది జరుగుతూ ఉంది. ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్ లు కూడా నడుపుతూ ఉన్నారు.ఇవన్నీ ప్రభుత్వ అనుమతులతోనే సుమా.కానీ అప్పుడేమి అటవీశాఖ అధికారులు కు గాని ఇతర ఏ అధికారులు కు ఆశ్రమం అడ్డురా లేదు.వేల కోట్ల విలువైన ఎర్రబంగారం తరలిపోతుంటే చూస్తునే ఉన్న ఈ అధికార యంత్రాంగం కొత్తగా ఆశ్రమ వాతావరణం లో ఆక్రమణలున్నాయని బందోబస్తు మధ్య పగల గొట్టాడడం జరిగింది. ఇదేమిటయ్యా అంటే టైగర్ ఫారెస్ట్ అని అంటున్నారు. ఇరవై సంవత్సరాలుగా అడ్డురాని నిబంధనలు ఇపుడు ఎలా అడ్డు వస్తున్నాయో అర్థం కాని పరిస్థితి అక్కడ నెలకొంది.ఈ అధికారుల తీరు చూసి పలువురు స్వామీజీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తు ఆవేదన చెందుతున్నారు. ఇందుకేగా సనాతన ధర్మం సన్నగిల్లిపోతూ హిందువులు ఇతర మతాల వైపు ఆసక్తి చూపుతున్నారన్న చర్చ జరుగుతోంది

# లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
శాంతి,భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవ్వరినీ ఉపేక్షించ మని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తామని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చామని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని అన్నారు.

### ఈగల్ తో డ్రగ్స్,గంజాయిపై ఉక్కుపాదం

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యతకలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్ లపై దాడులు జరిగిన ఘటనలు నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్షసాధింపులకు నేను దూరంగా ఉంటాను. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్ పై సమీక్ష చేయలేదు. అసెంబ్లీలో చర్చించిన పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిలో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగి స్తున్నాం. ఎక్కడికక్కడ ఏజెన్సీలను పెట్టి రాష్ట్ర సరిహద్దు ల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వము. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం.తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లిదండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలి.

### సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాస్తే అంతే సంగతులు

గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్థవంత మైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్ర వాదం అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠా నాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపించాను.

### పేదల భూములు కాపాడతాం

ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొ స్తున్నాము. గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంతా కాదు. 22 ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల , ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్త చట్టం తెస్తున్నాం. భూ కబ్జాలకు పాల్పడితే కొత్త చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూ కబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి ,సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే వారికి కాలం చెల్లింది రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తాము. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం.. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నం. నేరస్థులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్ కు పోలీస్ డ్వాగ్స్ ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశాను.

### రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలు

సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్ష్యులు చనిపోవడంపై ఆలోచిం చాల్సిన అవసరం ఉంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్టు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్థులు ఏ విధంగా ట్రాప్ లో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్నానికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాధయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్త చరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా రాజకీయాలు చేశారు. నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాల మరక అంటకుండా ఉన్నాను. హత్యారాజ కీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష పడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించు కుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రత కల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్ లోకి వస్తారు.

### మహిళా భద్రతకు శక్తి యాప్

ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్ లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు...నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది..దిక్కుమాలిన యాప్ గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావా ల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుం టామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

## అమరావతి అప్పులపై చంద్రబాబు పచ్చి అబద్దాలు

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ సాక్షిగా అమరావతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులపై కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించిన అంశాలతో ఇప్పటి వరకు సీఎం చంద్రబాబు చేస్తున్న బుకాయింపులన్నీ అసత్యాలేనని బయటపడిందన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పించేది గ్రాంట్ మాత్రమేనని, దీనిని అప్పుగా తిరిగే కట్టాల్సిన అవసరం లేదంటూ ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం బుకాయిస్తూ వచ్చింది. తాజాగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి దీనిపై ఇచ్చిన స్పష్టతతో ఇదంతా అబద్ధమేనని తేలిపోయింది. వైయస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి ఈనెల 10వ తేదీన పార్లమెంట్‌లో అడిగిన క్వశ్చన్ నెంబర్ 1703కు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంట్‌లో లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రపంచబ్యాంకు, ఏడీబీ సహా ఇతర రుణాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేసే అప్పుల పరిధిలోకి రాని రుణాలే అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే వాటిని చెల్లించాలని కేంద్ర మంత్రి తన సమాధానంలో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. కేంద్రం కేవలం పది శాతం మాత్రమే అంటే రూ. 1500 కోట్లు వరకే గ్రాంట్‌గా ఇస్తుందని వెల్లడించారు. అమరావతికి కేంద్ర సాయం ఒట్టిదేనని, చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇన్నాళ్లు వైయస్సార్సీపీ చెబుతూ వస్తున్నదే ఇప్పుడు నిజమైంది. కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానం ద్వారా చంద్రబాబు చేసిన ప్రచారం అబద్ధమేనని తేలిపోయింది. - రూ.5 వేల కోట్లు అప్పుకి రూ.15 వేల కోట్లు చెల్లింపు2014-19 మధ్య కూడా అమరావతి నిర్మాణం కోసం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.5,335 కోట్లు రుణాలు తీసుకుంది. ఇందులో హడ్కో నుంచి రూ. 1,098 కోట్లు, బ్యాంకుల కన్సార్టియం నుంచి రూ. 1862 కోట్లు, అమరావతి బాండ్ల ద్వారా రూ. 2 వేల కోట్లు తీసుకుంది. ఈ అప్పులకు సంబంధించిన వడ్డీలను గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం, అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏటా రూ. 1,573 కోట్లు వడ్డీలుగానే కడుతోంది. అంటే రూ.5,335 కోట్ల రుణాలకు పదేళ్లలో రూ. 15,773 కోట్లు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితిని తీసుకువచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అని చెప్పుకుంటూ ప్రజాధనంను వడ్డీల రూపంలో అమరావతి కోసం దోచిపెడుతున్నారు. మళ్లీ ఇదే అమరావతి కోసం బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించారు. - అమరావతి కోసం మొత్తం రూ.37 వేల కోట్ల రుణాలుప్రస్తుతం ప్రపంచ బ్యాంకు నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో నుంచి రూ. 11 వేల కోట్లు, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు .. మొత్తం రూ. 31 వేల కోట్లు మళ్లీ అప్పులు చేస్తున్నారు. వీటితోపాటు సీఆర్డీఏ ద్వారా నిధులు సమీకరించాలని చూస్తోంది. గతంలో చేసిన అప్పులు కూడా కలిపి ఇప్పటికే రూ. 37 వేల కోట్లు అప్పులు చేశారు. ఇవన్నీ ఎప్పుడు చెల్లిస్తారు.. ఎలా చెల్లిస్తారు? అమరావతి అంటేనే ఒక దోపిడీ. రాజధాని నిర్మాణం ముసుగులో భారీ అవినీతి జరుగుతోంది. జాతీయ రహదారుల నిర్మాణానికే కిలోమీటర్‌కి రూ. 20 నుంచి రూ. 22 కోట్లు ఖర్చవుతుంటే, అమరావతి ప్రాంతంలో ఒక కిలోమీటర్ రోడ్డు వేయడానికి రూ. 53.88 కోట్లు అవుతుందట. గతంలో తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక అసెంబ్లీల నిర్మాణం కోసం ఒక చదరపు అడుగు నిర్మాణానికి రూ.9400 లు ఖర్చు చేశారు. ఏ గేటెడ్ కమ్యూనిటీ నిర్మానానికి కూడా ఇంత భారీగా ఖర్చు కాదు. అమరావతి పేరుతో బినామీలకు దోచిపెట్టడమే లక్ష్యంగా చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. - చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్- గతంలో 2014-19 మధ్య రూ. 40 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచి రూ. 5వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందులోనూ దిగిపోయేనాటికి రూ. వెయ్యి కోట్లు బిల్లులు పెండింగ్ పెట్టి దిగిపోయారు. ఇదే వ్యవహారం ఇప్పుడూ జరుగుతోంది. ఇదంతా ప్రజలకు తెలియకుండా అసెంబ్లీ సాక్షిగా డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపారు. బడ్జెట్ లో ఉన్న లొసుగులపై ప్రభుత్వాన్ని వైయస్ఆర్‌సీపీ ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేక కేబినెట్ మీటింగులో రంగయ్య మరణంపై చర్చ పెట్టారు. కేబినెట్ సమావేశంలో ప్రజా సమస్యలను గాలికొదిలేసి సహజ మరణాన్ని అనుమానాస్పద మరణంగా చిత్రీకరించే కుట్రకు తెరలేపారు. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో సీబీఐ దర్యాప్తు చేస్తున్న వివేకా కేసుపై కేబినెట్‌లో ముఖ్యమంత్రికి చర్చించాల్సిన అవసరం ఏంటి? అసెంబ్లీలో ఎందుకు చర్చిస్తున్నారు? ఇంత చెబుతున్న చంద్రబాబు.. వివేకాను దారుణంగా నరికి చంపానని ఒప్పుకున్న దస్తగిరి గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఇదంతా చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్.- బాబు హయాంలోనే హత్యారాజకీయాలుతన జీవితంలో పాలనలో హత్యారాజకీయాలు చేయలేదని, చూడలేదని చంద్రబాబు చెప్పడం విడ్డూరం. ఆయన బావమరిది బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పులు, చనిపోయిన వాచ్‌మెన్ మరణంపై విచారణ కోరండి. దీంతోపాటు మల్లెల బాబ్జి, వంగవీటి మోహనరంగ హత్య, పింగళి దశరథరామ్ హత్యలపై కూడా సిట్ విచారణ జరిపించవచ్చు కదా! ఇవన్నీ ప్రజలకు తెలియాలి. ఎన్టీఆర్ మానసిక క్షోభకు ఎవరు కారణం? ఆయన ఎలా చనిపోయారో ఈనాటి తరానికి తెలియాలి. పార్టీ ఆఫీసు మీద జరిగిన దాడిపై కూడా చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడాడు. తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కూర్చుని పట్టాభి అనే వ్యక్తి నాటి సీఎం వైయస్ జగన్ గురించి అసభ్య పదజాలంతో రెచ్చిపోయినందుకు కాదా? దాడి వెనుక కారకులు తండ్రీకొడుకులు చంద్రబాబు, నారా లోకేష్ కాదా? తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కసారైనా చంద్రబాబు నీతివంతమైన రాజకీయం చేశాడా? అడుగడుగునా అవినీతి, బంధుప్రీతి, దోపిడీ, వెన్నుపోటు రాజకీయాలు చేసిన వ్యక్తి తన మీద మరకలు లేవని చెబుతున్నాడు

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం

మొదటిపేజీ తరువాయి

ఈ తరుణంలో రైతులకు పంట నష్ట పరిహారం, పెట్టుబడి సాయం అందించాల్సి ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో నాసిరకం విత్తనాలు, ఎరువుల తో రైతులు దగా పడుతున్నారు. నాణ్యమైన విత్తనాలు ఎక్కడా అందుబాటులో లేకుండా పోయాయి. కనీసం పండించిన పంటకు మద్దతుధర లేకుండా పోయింది. మిర్చి, టమాట, ధాన్యంకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారు. మార్కెట్ ఇంట్రవెన్షన్ కింద కనీసం ప్రభుత్వం పంట కొనుగోళ్ళు చేయడం లేదు. - రైతుకు దగ్గని గిట్టుబాటు ధరలువైయస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మిర్చి పంట క్వింటాకు రూ.21 000 నుంచి రూ.27000 వరకు ధర పలికేది. ఇటీవల మిర్చి రేటు క్వింటా రూ.9 వేలకు పడిపో యింది. వైయస్ జగన్ గుంటూరు మిర్చి యార్డ్ కు వెళ్ళి రైతులను పరామర్శించిన తరువాతే కూటమి ప్రభుత్వా నికి మిర్చి రైతుల గోడు వినిపించింది. మిర్చి కొనుగో ళ్ళకు కేంద్రానికి లేఖ రాశామంటూ ముఖ్య మంత్రి ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అలాగే టమోటా ధరలు దారుణంగా పతనమయ్యా యయి. కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఒక్క కిలో కూడా కొనుగోలు చేయలేదు. అలాగే పత్తి ధర గత ఏడాది క్వింటా రూ.10వేలు ఉంటే ఈ రోజు రూ.5 వేలు దాటడం లేదు. - పంటనష్టంపై ఆదుకునే చర్యలు శూన్యం గత ఏడాది జూలైలో ప్రకృతి ప్రతికూలత వల్ల 44,578 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దీనిలో నష్టపోయిన 31,666 మంది రైతులకు పరిహారం కింద రూ. 31.53 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అలాగే అక్టోబర్‌లో 25,152 ఎకరాల్లో 16,504 మంది రైతులు మొత్తం రూ.14.42 కోట్లు నష్టపోయారు. నేటికీ వారికి పరిహారం ఇవ్వలేదు. అలాగే ఖరీఫ్ లో కరువు వల్ల 2,36,205 ఎకరాల్లో మొత్తం 1,41,389 మంది రైతులకు గానూ రూ.143.10 కరువు సాయం అందించాల్సి ఉన్నా, నేటికీ ఇది చెల్లించలేదు. అలాగే నవంబర్ నెలలో పెయింజల్ తుపాను వచ్చింది. దీనివల్ల మొత్తం 21,713 ఎకరాల్లో పంట దెబ్బతిన్నది, మొత్తం 14,437 మంది రైతులు రూ.11.43 కోట్లు నష్టపోయారు. డిసెంబర్ లో అధికవ ర్షాల వల్ల 16,173 ఎకరాల్లో 10,118 మంది రైతులు నష్టపోగా వారికి రూ.7.61 కోట్లు పరిహారం చెల్లించలేదు. అలాగే 2023-24 రబీ సీజన్ లో ప్రకృతి వైపరీత్యాల వల్ల 4,12,803 ఎకరాల్లో 1,58,470 మంది రైతులు నష్టపోయారు. వారికి రూ.164.05 కోట్లు పరిహారం ఇవ్వాల్సి ఉన్నా, నేటికీ దానిని ఇవ్వలేదు. ఇంత దారుణంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని ఉద్ధరి స్తున్నట్లు వ్యవసాయ మంత్రి చెప్పడం దారుణం.- ఆర్బీకేలను నిర్వీర్యం చేశారువై యస్ఆర్‌సీపీ హయాంలో విత్తనం నుంచి విక్రయం వరకు ప్రభుత్వమే చూసుకునేది. ఆర్బీకేల ద్వారా రైతులకు అండగా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వైయ స్ఆర్‌సీపీ హయాంలో వ్యవసాయ రంగం లో 12.97 శాతం వృద్ధి రేటు సాధించడం జరిగింది. ఉచిత పంటల బీమా పథకం ద్వారా రైతులను ఆదుకున్నారు. సున్నావడ్డీ రుణాలు, ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనా లు, ఎరువులు అందిం చారు. కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. ఈ-క్రాప్ ద్వారా పంటల దిగుబడులను గుర్తించడం, గిట్టుబాటు ధరలను కల్పించేం దుకు చర్యలు తీసుకున్నారు. ధరలు పతనమై న సందర్భాల్లో ప్రభుత్వమే నేరుగా పంటలను కొనుగోలు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్బీకేలను నిర్వీర్యం చేశా రు. ఇన్‌పుట్ సబ్సిడీని కూడా సకాలంలో అందిం చారు. పదివేలకు పైగా రైతుభరోసా కేంద్రాలను నిర్మించడం, పదివేలకు పైగా అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించారు. గతంలో ఎన్నడూ ఇలా నియామకాలు చేయలేదు. వ్యవసాయానికి వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసింది. రూ.10,050 కోట్లు వ్యవసాయ యంత్రాల కోసమే ఖర్చు చేశారు. రైతులకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ.3200 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇవ్వడం జరిగింది. కూటమి పాలన పదినెల్లో లనే వ్యవసాయ రంగం కుదేలయ్యింది. రైతుల జీవితాలు తల్లకిందులు అయ్యేలా చేస్తున్నారు. ఇప్పటి కైనా ఎన్నికల సమ యంలో రైతులకు, వ్యవసాయానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని"వరుదు కల్యాణి కోరారు

అక్టోబర్,



ప్రజాభూమి



# మంగో మార్కెట్లో ఫైర్ సేఫ్టీ పరిశీలించిన ఫైర్ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం మ్యాంగో మార్కెట్లో ఫైర్ సేఫ్టీ ను వియంసి ఫైర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మాంగో మార్కెట్ లో గల అన్ని కోల్డ్ స్టోరేజ్ లను విచ్చేసి వాటికి కావాల్సిన అగ్నిమాపక చర్యలు తీసుకోవాల్సిందిగా ఇదివరకే అక్కడున్న వ్యాపారస్తులకు వియంసి ఫైర్ సిబ్బంది తెలియజేయగా, వారు పటిష్టమైన అగ్నిమాపక చర్యలు తీసుకున్నారా లేదా వంటి విషయాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్నిమాపక చర్యలు తీసుకొని వ్యాపారస్తులకు, సత్వరమే తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫసర్ రాజా పాల్గొన్నారు.

# గంగిరెడ్డి పల్లెలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠం (మం) గంగిరెడ్డి పల్లె రామాలయంలో తి తి దే ధర్మ ప్రచార పరిషత్ కడప వారి ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు 11వతేది మంగళవారం ప్రారంభమయ్యాయి . 15వ తేది వరకు ఈ కార్యక్రమాలు జరుగు తీయని ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు తెలిపారు. ప్రతిరోజు భజనలు మరియు శుక్రహోరం 14వ తేది కుంకుమ పూజ ఉంటుందని ఆయన తెలిపారు ఈ రోజు “రామాయణం” అనే అంశంపై చాపాడు వెంకట సుబ్బారెడ్డి ఉపన్యాసించారు. పరిపూర్ణ వ్యక్తిత్వంతో మర్యాద పురుషోత్తమునిగా నిలిచిన శ్రీణముని జీవితమే మనకు ఆదర్శ వంతము అన్నారు -సత్య ధర్మాలు పాటిస్తే రాముడిలా సత్కర్తి పొందవచ్చు. “రామ తత్వం” దేని ద్వారా తెలియబడుతుందో అని అందుకే రామాయణం చదవాలన్నారు.

ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, నరసింహారెడ్డి. అంకిరెడ్డి, నారాయణరెడ్డి, ఓబుళరెడ్డి అర్చకుడు సుబ్బారా - లక్ష్మిదేవి, కుమారి, అంజనమ్మ, సావిత్రి, వరలక్ష్మి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

## - జనసేన పార్టీ పులివెందుల సమన్వయకర్త డాక్టర్ హరీష్

ప్రజాభూమి, వేంపల్లి



జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అందరు పిఠాపురం చిత్రాడ లో మార్చ్ 14వ తేదిన జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవానికి తప్పక హాజరు కావాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త డాక్టర్ హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభలో పులివెందుల సంస్కృతీ, సంప్రదాయాలను, సంస్కృతిక కార్యక్రమ రూపం లో ప్రజ్వలించ భోతున్నామని తెలిపారు. పిఠాపురం లో జరగబోయే ఈ మహాసభ 11సంవత్సరాలు జనసైనికుల పడ్డ కష్టానికి ఇది ఒక విజయోత్సవమన్నారు. అలాంటి ఆవిర్భావ దినోత్సవానికి ప్రతి ఒక పులివెందుల నియోజకవర్గ జనసైనకుడు పాల్గొని విజయోత్సహంతో ముమ్ముందు కస్టపడి పని చేసి తమ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ భావజాలన్ని ప్రజలోకి తీసుకుపోవాలని అన్నారు. జనసైనికులు ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని యావత్ భారత దేశం పిఠాపురం వైపు చూసేలా చేయాలని డాక్టర్ హరీష్ ఆకాంక్షించారు.

# బోడంబాయి సమీపంలో జాతీయరహదారి ఫుట్ పాత్ పైవాణిజ్యసముదాయంనిర్మాణం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



బోడంబాయి సమీపంలో జాతీయ రహదారి ఫుట్ పాత్ పైఆక్రమణచేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఫుట్ పాత్ పై వాణిజ్య సముదాయం నిర్మాణంచేస్తున్నపట్టించుకోని రహదారిఅధికారులు.జాతీయ రహదారి విస్తరణలో భూమిని తీకున్నందుకు పరిహారం చెల్లించిన అధికారులు. కొంత భూమి రహదారికి ఆనుకుని ఉందంటూతన భూమిని చూపి రహదారి సర్వీసు రోడ్డు పక్కన ఉన్న ఫుట్ పాత్ పై నిర్మాణాలుచేపట్టారు. గ్రామస్తులురహదారి అధికారులకుపలుమార్లుతెలియజేసిన పట్టించుకోని రహదారి అధికారులు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతంలో ఇలా ఫుట్ పాత్ఆక్రమణజరుగుతున్న పట్టించుకోని వైనం అధికార బలంతోనే ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపిస్తున్న స్థానికులు ఇకనైనా జిల్లా రెవెన్యూ, రహదారి అధికారులు చర్యలుతీసుకోవాలంటున్న స్థానికులు. రహదారి భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని, ప్రమాదాలను నివారించాలని వేడుకుంటున్న గ్రామస్తులు. ఒక్కఆక్రమణ జరిగితే ఇక పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిమొత్తం ఆక్రమణలు జరిగే అవకాశంఉందంటున్నగ్రామస్తులు.

# పాఠశాల స్వీపర్లకు వేతనాలు అందించి ఆదుకోవాలి

## -మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన సిఐటియు నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు బకాయి ఉన్న వేతనాలను అందించి ఆదుకోవాలని సిఐటియు నాయకులు కోరారు. మంగళవారం పాఠశాలల్లో పని చేసే స్వీపర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము, స్కూల్ స్వీపర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సరోజమ్మ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ఈ పనినే నమ్ముకొని హిందూపురంలో 20 మంది స్వీపర్స్ మొదటగా నెలకు రూ.40 జీతం నుండి ఇన్ని సంవత్సరాలు పనిచేస్తే ఇప్పటికి స్వీపర్స్ వారి జీతం జీతం రూ.4 వేలు చెల్లించడం జరుగుతోందన్నారు. ఈ జీతం కూడా ప్రతినెలా సక్రమంగా వచ్చిన సందర్భాలు ఏనాడు లేదన్నారు. పెద్ద ఎత్తున పెరిగిన ధరలు. పిల్లల చదువులు, వైద్యం ఖర్చులు ఇస్తున్న జీతానికి. పెరిగిన ఖర్చులకు ఏం మాత్రం సంబంధం లేదని వాపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 22,000 మంది ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు ఎన్ని ప్రభుత్వాలు మారినా న్యాయం జరగలేదన్నారు. గత 2016 సంవత్సరంలోనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికురాలు లేదా కార్మికుడు ఎక్కడ పని చేసినా పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు రూ. 900 ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ కోర్టు తీర్పు అమలు కావడం లేదన్నారు. ప్పార్ట్ టైం స్వీపర్సుగా ఉన్నప్పటికీ ఫుల్ టైమర్స్ గా పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. స్వీపర్ల జీతాలు సమస్యల పై ఎన్నిసార్లు కమిషనర్ చుట్టూ తిరుగుతూ ఉన్నా సక్రమంగా జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉగాది, రంజాన్ రెండు పండుగలు ఒకేసారి వచ్చాయని, ప్రభుత్వం పండగ పూట కూడా పస్తులు పెట్టే పరిస్థితి కల్పిస్తోందన్నారు. సామాజిక పింఛనుకు సంబంధించి ఒకటో తేదీన. 4000 నుండి 6000 వరకు. వారు ఎక్కడున్నా వాళ్లకు పింఛన్ అందుతోందని, అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు మాత్రం సక్రమంగా జీతం రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుసేన్ బీ, వన్నూరమ్మ, గంగ రత్న, సమీరా, ఆసియా, జబీన్ తాజ్, ఫరీదా, అరుణమ్మ, హసీనా, అంజనమ్మ, కమల్ తాజ్, మునిరత్న, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# 20లోగా ఐగాట్ కర్మయోగి కోర్సులను పూర్తిచేయాలి

## - నిరంతర స్వీయ అభ్యసనంతో సమర్థవంతంగా విధుల నిర్వహణ

## - అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆధునికతకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించాలన్నా.. భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యసన అవసరమని.. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్‌లైన్ కోర్సులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, సిబ్బందికి సూచించారు.

మంగళవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్డీపీఎస్) సీనియర్ సలహాదారు ఎం.వెంకటేశ్వర స్వామి తో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ తాను కూడా ఇటీవల మూడు కోర్సులను పూర్తిచేయడం జరిగిందని.. జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఈ కోర్సులను పూర్తిచేయాలన్నారు. సీఎఫ్ఎంఎస్‌తో అనుసంధానించిన మొబైల్ నంబర్‌తో https://igotkarmayogi.gov.in వెబ్‌సైట్లో లాగిన్ అయి హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఓరియెంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు పూర్తిచేయొచ్చన్నారు. మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కూడా ఈ కోర్సులు పూర్తిచేయొచ్చని తెలిపారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మ యోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్‌లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సుల వివరాలను వెంకటేశ్వరస్వామి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ మూడు కోర్సులను 90 నిమిషాల వ్యవధిలో చాలా తేలిగ్గా పూర్తిచేయడం ద్వారా కర్మ పాయింట్లు సాధించవచ్చని, ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాడ్జెట్స్, రివార్డులు, సర్టిఫికేట్లతో పాటు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందని వివరించారు. ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావు మార్గనిర్దేశకత్వంతో కోర్సుల పూర్తికి ఉద్యోగులకు సహాయసహకారాలుఅందిస్తున్నట్లు తెలిపారు.

# నగరంలోని మ్యాన్ హోల్స్ అన్ని రోడ్ లెవెల్ లో ఉండాలి: నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



నగరంలోని మ్యాన్ హోల్స్ అన్ని రోడ్ లెవెల్ లో ఉండాలి అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం ఉదయం తన పర్యాటంలో భాగంగా కేదారేశ్వరపేట వాటర్ ట్యాంక్,, పూర్ణానంద పేట, బాప్టిష్ట పాలెం, ఖుద్దుస్ నగర్, పెజోని పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న మాన్ హోల్స్ అన్ని అధికారులు పర్యటించి రోడ్ లెవెల్ లో ఉంచాలని, సైడ్ డ్రెయిన్లన్నీ ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ చేసుకుంటూ నగరంలో ఉన్న డ్రైనలలో పూడికలు తీయాలని, కల్వర్ట్ మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు ప్రాథమిక పాఠశాల పర్యటించి అక్కడున్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలని కల్పించాలని మరుగుదొడ్లు, నీటి సరఫరా, పరిశుభ్రత కచ్చితంగా ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చూసుకుంటూ ఉండాలని అన్నారు. ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు తరచుగా యం ఎల్ ఆయిల్ కాలువల్లో స్ప్రే చేసుకుంటూ, ప్రజలకు డ్రై డే గురించి అవగాహన కల్పిస్తూ, ఇంటి పరిసరాల్లో ఉన్న నీటిని, నిల్వ లేకుండా చూసుకోవాలని, కల్వర్ట్ వద్ద ఫకింగ్ చేసుకుంటూ నిరంతరం యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తుండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో ప్రజలకు వచ్చే ఆహారంలో నాణ్యత నిరంతరం పరీక్షించాలని. నిర్ణీత టోకెన్లు ఇస్తున్నారా లేదా, మరుగుదొడ్లు, నేటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కదల్లేని వారిని కనికరించని గుడ్డి ప్రభుత్వాలు పాటంశెట్టి సూర్యచంద్ర(సామాజిక ఉద్యమకారుడు)

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అధికారంలోకి వచ్చిన వెంటనే మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కూటమి ప్రభుత్వం నేడు నూరు శాతం అర్హత కలిగిన వారికి న్యాయం చేయకపోవడం చాలా దురదృష్టకరమని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార పర్యటన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న క్రమంలో విద్యుత్ ప్రమాదంలో గత పది సంవత్సరాల నుండి నిర్జీవంగా, దీనావస్థలో మంచానికే పరిమితమై జీవించటానికి చాలా కష్టతరంగా ఉంటుందని కన్నీటి బాధతో విలపించిన పీతల వీరవెంకట సత్యనారాయణను చూసి పాటంశెట్టి సూర్యచంద్ర చలించిపోయారు. తన కష్టాలు ఎవరికీ రాకూడదని జరిగిన సంఘటనలు,అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోని పరిస్థితులను పీతల వీరవెంకట సత్యనారాయణ సూర్యచంద్రకు వివరించారు. మందులకు,యూరిన్ బ్యాగ్స్ నకు,వైద్యానికి కుటుంబ అవసరాలకు చాలా కష్టతరంగా ఉంటుంది అని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆఫీస్ చుట్టూ ప్రభుత్వ సహాయం కోసం పలుమార్లు వెళ్ళగా నాటి జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా ని కలిసి తమ కష్టం వివరించగా స్పందించిన కలెక్టర్ సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి ఇతనికి సహాయం మంజూరు చేయాలని 2017 అక్టోబర్ 27 తేదీన అసిస్టెంట్ సెక్రటరీ టు గవర్నమెంట్ రెవెన్యూ ( సీఎంఆర్ఎఫ్ ) డిపార్ట్మెంట్ , ఏపీ సెక్రటేరియట్, వెలగపూడి,అమరావతి వారికి నివేదిక పంపించినా సహాయం మంజూరు కాలేదు. జీవించడం చాలా కష్టతరంగా ఉంటుందని సహాయం కోసం మరల అనేకసార్లు జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లగా తన కష్టం నాటి జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి కి వివరించి ఆదుకోవాలని ప్రాధేయపడగా వారు స్పందించి 2017లో నాటి కలెక్టర్ కార్తికేయ మిశ్రా సీఎం ఆర్ఎఫ్ డిపార్ట్మెంట్ నకు పంపించిన నివేదిక జతచేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వీరికి ఆర్థిక సహకారం అందివ్వాలని 2019 ఆగస్టు




మొదటి తేదీన కలెక్టర్ మురళీధర్ రెడ్డి ప్రభుత్వానికి మరల రెండవసారి ప్రతిపాదనలు పంపించారు కష్టాలు తీరతాయి అనుకున్న బాధితుడికి మళ్లీ నిరాశే ఎదురయ్యింది. తిరిగి మరల 2023 మే నెల 5వ తేదీన కాకినాడ జిల్లా కలెక్టర్ కి కార్యాలయం వద్దకు వెళ్లి స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ని కలిసి అంత్యోదయ అన్నయోజన ఏ ఏ వై కార్డు ద్వారా ప్రతినెల 35 కేజీల బియ్యం అయినా ఇప్పించండి అని ప్రాధేయపడగా అక్కడా నిరాశే ఎదురయ్యింది. ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదుకోకపోవడంతో జీవించలేని పరిస్థితుల్లో ఉన్న సత్యనారాయణ కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాలని కోరగా నాటి కిర్లంపూడి మండల తహసిల్దార్ రాజగోపాల్ బాధితుని ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి న్యాయం చేస్తామన్నారు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ సహకారం అందకపోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మంచానికే పరిమితమైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల 15 వేల రూపాయలు పెన్షన్ ఇంటికి పంపిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడంతో మళ్ళీ జీవితం మీద ఆశలు చిగురించాయి. పది నెలల నుండి ప్రతినెల 15 వేల రూపాయలు పెన్షన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నా ప్రతినెలా నిరాశే ఎదురవుతుంది. గత ఐదు నెలల క్రితం గత సంవత్సరం నవంబర్ 4వ తేదీన మేము ఈ సింహాద్రిపురం గ్రామంలో డోర్ టు డోర్ ప్రజా సమస్యల పరిష్కార పర్యటన కార్యక్రమంలో భాగంగా తిరుగుచుండగా ఇతని కష్టాలను చూసి చలించి వీరు లేవ లేని పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి బాధితుని అన్ని ఆధారాలు తీసుకొని సంబంధిత అధికారులను అందరినీ కలిసి ఇతనికి న్యాయం చేయాలని స్వయంగా నేను అధికారులను కలిసి పరిస్థితులను వివరించడం జరిగింది రెండు రోజుల్లోనే సంబంధిత అధికారులు గత సంవత్సరం నవంబర్ ఆరో తేదీన ఎంపీడీవో, ఈఓఆర్ డీ లు పంచాయతీ సిబ్బంది అందరూ వచ్చి జిల్లా కలెక్టర్ వారికి 15000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని, సదరం స్లాట్ నమోదు చేశామని నివేదిక పంపించామని నివేదిక ప్రతిని మాకు ఇవ్వడం జరిగింది. అధికారులు రావటం,వెళ్ళటం జరుగుతుంది గాని నేటి వరకు ఇతనికి న్యాయం జరగలేదు. బాధితుడు పూర్తిగా నిరుత్సాహంలో ఉండి చాలా ఆందోళనగా ఉండడం వల్ల వీరి సమస్య వెంటనే పరిష్కరించాలని నిన్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ నందు వీరి సమస్యను పరిష్కరించి వచ్చే నెల ఏప్రిల్లో ఇతనికి 15000 రూపాయలు పెన్షన్ ఇచ్చి సమస్య పరిష్కరించాలని లేని పక్షంలో బాధితుడు పీతల వీరవెంకట సత్యనారాయణకు తోడుగా అండగా ఉంటూ సోమవారం రోజునుండి కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దనే బాధితునితో కలిసి సమస్య పరిష్కారం అయ్యేవరకు శాంతియుతంగా గాంధేయ మార్గంలో నిరసనలు తెలియజేయడం జరుగుతుందని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సంబంధిత అధికారులకు ముందస్తుగా తెలియజేయడం జరిగినది. కావున దయచేసి సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో తక్షణం సమస్య పరిష్కరించి బాధితులు పీతల వీరవెంకట సత్యనారాయణను ఆదుకోవాల్సిందిగా కోరుచున్నాను. సమస్య పరిష్కారం కానీ పక్షంలో ప్రజా సంఘాలు, సోదర సామాజిక ఉద్యమకారులు, మంచి మనసుతో స్పందించే మిత్రులందరూ 7-4-25 సోమవారం ఉదయం 10 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు బాధితుడు పీతల వీరవెంకట సత్యనారాయణ చేసే న్యాయ పోరాటానికి తోడుగా, అండగా ఉండడం కోసం శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొనుటకు రావలసిందిగా అభ్యర్థిస్తున్నానసమస్య పరిష్కారం కోసం మీడియా మిత్రులు అందరూ సహకరించాలని కోరారు.

# తలకోన శ్రీ సిద్దేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి వినతిని సమర్పించిన పులివర్తి నాని..!

## -చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తానని పులివర్తి నాని కిహామీఇచ్చినచంద్రబాబు నాయుడు..

ప్రజా భూమి,చంద్రగిరి:

నియోజకవర్గపరిధిలోనియర్రావారిపాళ్యం మండలంలోని నెరబైలు పంచాయతీ పరిధిలో ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కంకణం కట్టుకున్నారు. అందులో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పులివర్తి నాని కోరారు. ఆలయ ప్రాంగణంలో కోనేరు, స్నానాల గదులకు మరికొన్ని అభివృద్ధి పనులకు ఆలయ అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల నుంచి వివరాలు సేకరించి వాటికి సుమారుగా



20 కోట్ల రూపాయలు వ్యయం అంచనావేసిముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే వివరిం చారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గత కొద్దిరోజులకు మునుపు జరిగిన మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఆరా తీసి అంగరంగ వైభవంగా మహాశివరాత్రి నిర్వహిం చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కావలసిన నిధులగూర్చిసానుకూలంగా స్పందించినచంద్రబాబు నాయుడు వీలైనంత త్వరలోనే నిధులు మంజూరు చేయడానికి ప్రయత్నిస్తానని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు .పులివర్తి నానిసానుకూలంగా స్పందించినముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల విశాఖపట్నంలోని ఏపీ థియాలాజికల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో హిందూపురం పట్టణానికి చెందిన ఎస్.డి.జి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ ను వైకాపా కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన సందర్భంగా ఆయనకు సేవా రత్న లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో



హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికావేణురెడ్డి ఆధ్వర్యంలో నాగేంద్ర కుమార్ ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు

# జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవంని జయప్రదం చేయాలి!

## పిఠాపురం తరలి వెళ్లాలి! పోలవరం ఎమ్మెల్యే - బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జనసేన ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి సకల ఏర్పాట్లు చేసినట్లు బాలరాజు అన్నారు. బర్రింకలపాడు లోని పార్టీ కార్యాలయంలో కోరారు. ఈనెల 14వ తేదీన పిఠాపురంలో ఏర్పాటుచేసిన 12వ జనసేన అవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. పిఠాపురంలోని సభలో పోలవరం నియోజవర్గం పార్టీ కార్యకర్తలు అభిమానులతో కిక్కిరిసిపోవాలని ఆయన అన్నారు. గడచిన 11 సంవత్సరాలలో లేని విధంగా విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, పనులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వాల్మీకి గిరిజన విజ్ఞాన కేంద్ర పాఠశాలకు సోలార్ సిస్టం ఇతరణ కాశీపట్నం ఫౌండేషన్ నిర్వాహకులు - సుబ్బారావు





ప్రజాభూమి, జీలుగుమిల్లి

గిరిజనులలో విద్యా చైతన్యంతో పాటు.. నైతిక విలువలను, దేశభక్తిని ప్రబోధిస్తూ స్వచ్ఛందంగా భారతీ సేవా సమితి నిర్వహిస్తున్న వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల కృషి ప్రశంసనీయమైనదని కాశీపట్నపు ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్ వి సుబ్బారావుఅన్నారు. నేడు వంకావారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలకు కాశీపట్నపు ఫౌండేషన్, ఏలూరు వారు సుమారు ఆరు లక్షలు ఖరీదు చేసే" సోలార్ సిస్టం ఏర్పాటు చేసి పాఠశాలకు నేడు అందచేసారు. ఈ సందర్భంగా సుబ్బారావు సోలార్ సిస్టము ను ప్రారంభించినారు. సౌర శక్తి వలన విద్యుత్ని ఆదా చేయడమే కాకుండా కరెంటు ఖర్చు పాఠశాలకు తగ్గుతుందని అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా సూర్యకాంతిని సోలార్ శక్తి ద్వారా విద్యుత్ గా సద్వినియోగం చేసుకోవచ్చని సోలార్ సిస్టం కాంట్రాక్టర్ సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్, భారతీయ సేవా సమితి సభ్యులు గారపాటి రాంబాబు, కొండపల్లి దుర్గాప్రసాద్, వేదల జనార్దన్ రావు పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలూరులో ఫీజు పోరులో అన్ని మండలాల నుండి పాల్గొనాలి నియోజవర్గ కన్వీనర్ - విజయరాజు

ప్రజాభూమి, కామవరపుకోట



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్కు ప్రతి ఒక్కరు తరులు రావాలని ఆయన కోరారు. నేటి ఉదయం 9:00 గంటలకు ఏలూరు ఫైర్ స్టేషన్ నుండి ర్యాలీ గా బయలుదేరి జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసన మరియు కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ పార్టీ కార్యక్రమమునకు కామవరపుకోట, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, లింగ పాలెం మండలాల జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, జిల్లా మరియు నియోజకవర్గ పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసి లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు.

# ఫీజు పోరుకు కదలి రండి!

## వైయస్సార్ మండల అధ్యక్షులు - ప్రసాదు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



రాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్న నిరంకుశ ధోరణి కి రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు కదలిరండి అంటూ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ప్రసాద్ పిలుపునిచ్చారు. నేటి ఉదయం 09:00గంటలకు జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలోని డా.వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు., అలాగే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్దులు, నిరుద్యోగులు పక్షాన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువకులతో కలిసి నేటి ఉదయం 10:00 గంటలకు ఏలూరు కేంద్రం లోని "ఫైర్ స్టేషన్ సెంటర్" వద్ద ఉన్న దివంగత మహానేత డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నికి నివాళులర్పించి తదనంతరం ర్యాలీ గా ప్రారంభమై కలెక్టరేట్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందిని తెలిపారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు ఏలూరు వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రత్తిపాడు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సౌమ్య మైకేల్ నిర్లక్ష్యం వల్లే జనసేన నేత తమ్మయ్య బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు..

## జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేసిన బాధితురాలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆదివారం జరిగిన గందరగోళం పై ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన బాధితురాలు చంద్రకళ తీవ్రంగా స్పందించారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి శివారు లో జాతీయ రహదారిపై తామెక్కిన ఆటో ని బస్సు ఢీకొన్న ప్రమాదంలో తనతో పాటు తన బిడ్డ చంద్రశేఖర్ తీవ్రంగా గాయపడ్డా మని వెంటనే తమను 108లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తరలించారన్నారు. అక్కడకు వచ్చిన తర్వాత వైద్యులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో తమకు అండగా ఉంటున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబుకు దుర్వాణి ద్వారా సమాచారం అందించగా ఆయన వెంటనే వైద్యులు ఫోన్లో మాట్లాడేందుకు ప్రయత్నించగా వైద్యాధికారి అయిన డాక్టర్ శ్వేత దుర్వాణిలో మాట్లాడేందుకు నిరాకరించడంతో ఆయనే స్వయంగా రావాల్సి వచ్చిందని చెప్పారు. అప్పటికి రక్త శ్రావణం జరుగుతున్న వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం గా వ్యవహరించారారన్నారు. దీనితో ఆయన ఆగ్రహం వ్యక్తం చేయాల్సి వచ్చిందని చంద్రకళ తెలిపారు. తనకు తన బిడ్డ చంద్రశేఖరకు వైద్యం చేయకపోగా చిన్న విషయాన్ని రాజకీయం చేసిన ప్రత్తిపాడు సిహెచ్ వైద్యులు గందరగోళం మధ్య తమని వైద్య సేవలో పట్టించుకోవడమే మానేశారన్నారని ఆరోపించారు . తమ బిడ్డకు పరిస్థితి బాలేదని తీవ్ర గాయాలతో బాధపడు తున్నాడని కనీసం ఇంజక్షన్ అయిన చేయాలని సిబ్బందిని కోరగా అలాంటివి జరగవని ఇది ప్రమాదం జరిగిన సంఘటన కాబట్టి ఎమ్మెల్సీ చేస్తే గాని వైద్య సేవలు అందించమని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది వ్యవహరించిన తీరుపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టి సారించాలని ఆమె కోరారు. తమకు ఏళ్ల తరబడి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తమ్మయ్య బాబు పై చర్యలు ఉపసంహరించు కోవాలని ఈ సంఘటనకు ముఖ్య భూమిక గా పోషిస్తున్న ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య మైకేల్ పై కఠిన చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని చంద్రకళ విజ్ఞప్తి చేశారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు రాక ..

## సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాల పరిశీలన...

ప్రజా భూమి తణుకు /భీమవరం





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్నారు. ఈ మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లొగన్ తో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శనకు ప్రాథమికంగా స్థలాల పరిశీలన చేయడం జరిగింది. బుధవారం ఆయా ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యాలయం సెక్యూరిటీ వింగ్ పరిశీలన చేసిన అనంతరం ఖరారు చేయడం జరుగుతుంది. పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియం నందు సుమారు 300 మంది పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. జడ్పీ స్కూల్ నందు సభా ప్రాంగణంలో సుమారు మూడు వేల మందితో ఏర్పాటు చేయనున్న పబ్లిక్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశమై ప్రసంగించనున్నారు. అదే ప్రాంగణంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్ ను సందర్శించనున్నారు. స్థల పరిశీలన అనంతరం తణుకు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బారికేడింగ్ కు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని, హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భోజన ఏర్పాట్లను డీఎస్ఓ, డి.ఎం లు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత హెచ్చుగా ఉంటున్నందున సభా ప్రాంగణంలో త్రాగునీరు, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, పి.వరలక్ష్మి, స్థానిక నాయకులు టి.మారుతీ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలు, మహిళలపై అఘాయిత్యాల పట్ల అప్రమత్తత అవసరం

## విద్యార్థులకు పోలీసు శాఖ అవగాహన సదస్సులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



విద్యార్థులు యువత సైబర్ నేరాలు, మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బుట్టాయిగూడెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఏలూరు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో మంగళవారం మండలానికి వచ్చిన చిట్టి వ్యాన్ ద్వారా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఏపీఆర్ స్కూల్, ఏపీఆర్ జూనియర్ కళాశాల లలో జరిగిన సదస్సులలో ఎస్ఐ దుర్గామహేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల యువత అవగాహన కలిగి,అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘయిత్యాలు, సైబర్ నేరాల గురించి చిట్టి వ్యాన్ సహాయంతో వివరించారు. ప్రస్తుత సమాజంలో యువతను, మహిళలను లక్ష్యంగా చేసుకొని వారిని ఆకర్షించే విధంగా అనేక మోసాలు జరుగుతున్నాయని వాటికి లోనవకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. సరైన లైసెన్స్ లో అనుమతి లేకుండా వాహనాలను నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మత్తు పదార్థాలకు,మద్యానికి బానిస కాకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. సమయంలో సహాయం చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930,112,1098 గురించి వివరించారు. ఈ సదస్సులలో విద్యాలయాల ప్రిన్సిపాల్స్,ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, మహిళా కానిస్టేబుల్ కమల ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్క నిర్వసితుడికి న్యాయం జరిగేవరకు పోరాడదాం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని ముంపు నిర్వాసితుల సమస్యలపై కలసి కట్టుగా పోరాడుదాం అని, ప్రతిఒక్క నిర్వసితుడికి న్యాయం జరిగేవరకు పోరాడదాం అని మండల అఖిల పక్ష నాయకులు అన్నారు. స్థానిక రేఖపల్లి లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద నిర్వాసితుల సమస్యలపై మంగళవారం అఖిలపక్ష సమావేశంనీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ రాజకీయ జండాలు పక్కన పెట్టి నిర్వాసితుల సమస్యలే ఎజెండాగా పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. మండలంలో పేరుకుపోయిన నిర్వాసిత సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు ప్రతి ఒక్క నిర్వాసితునికి న్యాయం జరిగే వరకూ వెనకడుగు వేసేది లేదని తెలిపారు. 41.15 కాంటూరు లో ఆర్ అండ్ ఆర్ ఇచ్చినటువంటి గ్రామాలలో ఇంకా కొండపోడు భూములకు, జిరాయితి భూములకు, నష్టపరిహారం రాలేదని అలానే భూమికి భూమి ఇస్తామన్న భూమి నేటికీ కొంతమందికి చూపించలేదని వాపోయారు, పునరావాస కాలనీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పెద్దపెద్ద పొదలతో నిండిపోయి, రోడ్లు లేక మంచినీటి సౌకర్యం లేక అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు జీడిగుప్ప ,తుమ్మిలేరు, శ్రీరామగిరి గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు 300 మంది వరకు ఉన్నారని వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రయారిటీ గ్రామాలుగా గుర్తించిన విఆర్ పురం ,ధర్మ తాళ్ల గూడెం, పత్తిపాక ,గుండుగూడెం, రామవరప్పాడు, కన్నాయిగూడెం, సోముల గూడెం ,లక్ష్మీనగరం, వెంకన్న గూడెం, రాజుపేట ,తదితర గ్రామాల పరిస్థితి ఏమిటని వాపోయారు. ఈ అఖిలపక్ష సమావేశానికి పులి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా మండల జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధినేత ఉండవల్లి గాంధీబాబు, సర్పంచులు పిట్టా రామారావు, సోడే నర్సమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, బీరక సూర్య ప్రకాష్ రావు, బురక సారయ్య, వైయస్సార్సీపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మండల ఉపాధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ, బొడ్డు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అండిమేని లీలా కృష్ణ, బిజెపి మండల కన్వీనర్ ముత్యాల రాంబాబు, ఉయిక రత్తయ్య , సన్యాసి మల్లయ్య, జనసేన పార్టీ నాయకులు బాగుల అంజన్ రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు, సోయం చినబాబు, మండలకమిటీ సభ్యులు పోడియం శ్రీరామమూర్తి, ప%శీ%కు సత్తిబాబు, కమ్మచిచ్చు సత్యనారాయణ, వడ్లాది రమేష్, పులి బొజ్జి , నాగిరెడ్డి, కొండారెడ్డి, శీరపు తాతబాబు, పలు గిరిజన సంఘాల నాయకులు, పిసా చట్టం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, పత్రికా ప్రముఖులు, నిర్వాసిత గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వ్యాఖ్యల పై హర్షం వ్యక్తం

ప్రజాభూమి, వి.ఆర్.పురం





ఏజెన్సీలో సుమారు 40 శాతం మంది గిరిజనేతరులు 1952 నుంచి నివాసం ఉంటున్నారని, వారికి కూడా పక్కా గృహాలు నిర్మించాలని ఈరోజు అసెంబ్లీలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ తన గళం వినిపించారు. దీనిపై ఏజెన్సీలోనీ గిరిజనేతరులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ మాట్లాడుతూ రంపచోడవరం నియోజవర్గంలో కొన్ని రోజుల నుండి కొంతమంది నాయకులు ఎల్ టి ఆర్ పి కేసులు పెట్టించి పూర్వం నుంచి ఉంటున్న గిరిజనేతర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తాను తన భార్య ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రజల పక్షాన ఉండి పోరాడుతున్నామని ఈరోజు అసెంబ్లీలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాటలే దీనికి నిదర్శనం అని నియోజవర్గంలో ఉన్న ప్రజలందరూ తమకు సమానమేనని, నియోజవర్గ అభివృద్ధి తమ ముఖ్య లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంఎల్ఏ శిరీష దేవి, మఠం విజయ భాస్కర్ వ్యాఖలకు మండలంలోని ఎక్స జడ్పీటీసీ ముత్యాల రామారావు, టీడీపీ మండల ప్రసిడెంట్ ఆచంట శ్రీను, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్, ఐటిడిపి కన్వీనర్ ఎం సిద్ధార్థ, చంద్రశేఖర్, నరసింహారావు, ఆది తదితరులు వారికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**గత వైసిపి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అన్యాయం చేసింది.**

**ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ డ్వాక్రా సంఘాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.**

**యువ నాయకుడు బొదిరెడ్డి గోపాల కృష్ణ....**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముఖ్య లక్ష్యమని ఏలేశ్వరం నగర పంచాయితీ కౌన్సిలర్ యువ నాయకుడు బొదిరెడ్డి గోపాలకృష్ణ ( గోపి )అన్నారు. ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా సంఘాలకు చెందిన మహిళ మనులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అన్యాయం చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే 2025 బడ్జెట్ సమావేశాల్లో మహిళలకు 4332 కోట్లు కేటాయించడం పట్ల హర్షం ఆయన వ్యక్తం చేశారు. ఆనాడు మహిళలకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది చేయూతని అందించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని గోపి అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఇప్పటికే 10 కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందని,దానిలో భాగంగా అరకు టీ ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలను వ్యాపార రంగాలలో భాగ్య స్వామ్యం చేసి ఆర్థిక పురోభివృద్ధి కృషి చేస్తున్నారన్నారు. వచ్చే ఉగాదికి పి 4 అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేసే విధంగా కూటమి ప్రభుత్వంముందు కు అడుగులు వేస్తుందని తెలిపారు.ఒక మహిళగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ నియోజకవర్గంలో మహిళలు,డ్వాక్రా సంఘాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నియోజకవర్గం లో పరిపాలన కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె చేస్తున్న సేవా బావ కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ, అనంతారపు రాజు,పెంద్ర శ్రీను,సామంతుల గోపి,కోరాడ కృష్ణ,బుగతా శ్రీను పాల్గొన్నారు.

ప్రజాభూమి


ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి

# గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలి

## కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అవసరమైన సలహాలు, సూచనలు మార్చి31 నాటికి అందజేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియలో నూతన సంస్కరణలు తీసుకొచ్చే లక్ష్యంతోభారత ఎన్నికల సంఘం అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి అవసరమైన సూచనలు సలహాలను ఆహ్వానించిందన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, 1951, ఓటర్ల నమోదు నియమాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి వంటి ఇతర అంశాలపై ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానించిందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడమే కాకుండా పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల్లో నిర్వహించేందుకు మార్చి31 లోపు అందించిన సూచనలు, సలహాలను ఈసీఐకి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ సూచనలు, సలహాలపై భారతీయ ఎన్నికల సంఘం ఏప్రిల్ 30న అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల సభ్యులతో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయాడానికి కాకినాడ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అవసరమైన సలహాలు, సూచనలు ఈ నెల 31 నాటికి అందజేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ త్వరగా కోలుకోవాలి

## యర్రవరంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన టిడిపి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఏలేశ్వరం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ త్వరగా కోలుకోవాలని ఏలేశ్వరం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు యర్రవరంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు.గ్రామ టీడీపీ నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, మాజి జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు నగర పంచాయతీ నాయకులు బొదిరెడ్డి గోపి హాజరయ్యారు. ముందుగా ప్రసన్నాంజనేయ స్వామికి కొబ్బరికాయలు కొట్టి తమ నేత ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అరక రాజు, బుద్ధ సూర్య ప్రకాష్, దనేకుల భద్రరావు,జిగటాపు సూరిబాబు, పలివెల శ్రీను, పలివేల వెంకటేశ్వరరావు, తోట వెంకటేశ్వరరావు, నూకతోటి ఈశ్వరుడు, పలువురు ఎన్డీఏ కూటమి నేతలు హాజరయ్యారు.

# స్కూల్ బస్ బోల్తా 9 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

## క్షతగాత్రులను పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట స్వామి వివేకానంద స్కూల్ కు చెందిన బస్సు బోల్తా, బస్సుబోల్తా పడిన సమయంలో 13 మంది విద్యార్థులు బస్సులో ఉండగా 9 మందికి స్వల్ప గాయాలయ్యాయి. హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో అందులో ఒక విద్యార్థికి చెయ్యి కి తీవ్ర గాయం కావడంతో రాజమండ్రి సాయి హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి ఆసుపత్రి వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. బస్సు బోల్తా ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మండపాక అప్పన్న దొర, నలమాటి ఆనంద్, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, రీసు రమణ, నండ్లచిరంజీవి, చందక శంకర్ పాల్గొన్నారు.

# బీద రవిచంద్ర కు యనమల శుభాభినందనలు

ప్రజాభూమి తుని



తెలుగు దేశం పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్స హిస్తుందని,వారి రాజకీయ ఎదుగుదలకు మార్గనిర్దేశం చేస్తుందని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.ఇదే సందర్భంలో బలహీనవర్గాల ప్రాధాన్యత ఇస్తుందని ఇందుకు మండలి అభ్యర్థుల ఎంపికే నిదర్శనమని ఆయన అన్నారు.శాసన మండలికి ఎంపికయిన బీద రవిచంద్ర పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా రవిచంద్ర ను అభినందించిన యనమల పార్టీ ఆదేశాలు నిర్ణయాలకు కట్టబడి ఉంటే సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందని యువనాయకత్వం దీనిని గుర్తించుకుని పార్టీకి వీరు విధేయులుగా ఉండాలన్నారు

# సీఎం చంద్రబాబు ను కలిసిన ప్రభుత్వ విఫ్

## రావికంపాడు ఆర్వోబీ మంజూరుకు వినతి

ప్రజా భూమి తుని



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ప్రభుత్వ విఫ్ మరియు తుని ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య కలిసారు.తుని నియోజకవర్గం పరిధిలో కొత్త పథకాలకు అనుమతులు ఇవ్వాలని దివ్య కోరారు.ప్రధానంగాతొండంగి మండలం రావికంపాడువద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని కోరిన యనమల దివ్య గతి శక్తి పథకం కింద వంతెన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.ఇందుకు సంబందించిన ప్రతిపాదనలను యనమల దివ్య ముఖ్య మంత్రికి అందజేసారు

# రాష్ట్రం దివాళాకు జగన్ వైఖరే కారణం: మంత్రులు నాదెండ్ల, దుర్గేష్

## భారీ స్థాయిలో జనసేన ప్లీనరీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ,



ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గం లోని చిత్రాడ గ్రామంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తున్నామని ఈ సభకు లక్షలాది మంది జనసైనికులు హాజరవుతారని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఆయా కమిటీలు పకడ్బందీగా చేస్తున్నాయని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు చెప్పారు. మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి ఆవిర్భావ సభ ఏర్పాట్లను వివరించారు.

ఈ సందర్భంగా మంత్రులు నాదెండ్ల, కందులలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంలో ఉండి ఈ సభను నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరవ్వడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభ ప్రాంగణంతో పాటు పలు చోట్ల వైద్య శిబిరాలు, తాగునీరు, భోజన సదుపాయం, ఎల్ఈడి స్క్రీన్స్, మరుగు వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జనసేన అధినేత పవన్ అభిమానులు, జనసైనికులు ఈ సభకు లక్షల్లో హాజరవుతారని మనోహర్, దుర్గేష్లు చెప్పారు. ఈ సభ ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంచి సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 12న వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టే యువత పోరుపై వారు స్పందించారు. యువతతో పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఇప్పుడు ఫీజు పోరు అంటూ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. రాష్ట్రం నాశనం అవ్వడానికి జగన్ వైఖరి కారణమని వారు చెప్పారు. వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్ ప్రభుత్వానికి యువత, మహిళలు, రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని కందుల, నాదెండ్లలు అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పి హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, పత్సమట్ల ధర్మరాజు స్థానిక నాయకులు తలాటం సత్య, చోడిశెట్టి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజల మద్దతు కోల్పోయింది.

## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12 తేది బుధవారం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం యువకులు,నిరుద్యోగులు,విద్యార్థుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పై వర్గాల వారికి మద్దతుగా కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా పిలుపు మేరకు కాకినాడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా , జిల్లా వ్యాప్తంగా బీ.సీలంతా భారీ ఎత్తున కదిలి వచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా బి. సి సెల్ అధ్యక్షుడిగా కోరారు. ఫీజ్ రియంబర్స్మెంట్ రిలీజ్ చేయాలని వెంటనే నిరుద్యోగ భృతి పథకాన్ని అమలు చేయాలన్నారు. కొత్త మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చర్యలు ఆపాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు . మొత్తం రూ.3900 కోట్ల మేరకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉంటే ఈ బడ్జెట్లో కేవలం రూ.2600 కోట్లు కేటాయించడం దుర్మార్గం అని ఆరోపించారు. విద్యార్థుల సంఖ్యను కూడా కుదించేందుకు ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆక్షేపించారు తెలుగుదేశం, జనసేన,బిజెపిల దుర్మార్గపు పాలనతో పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువులకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయిదు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టడం రాక్షసత్వం. ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీల నుంచి విద్యార్థులను వెళ్ళగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కారు చోద్యం చూస్తోందన్నారు . ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటుపరం కు కుట్ర జరుగుతుందన్నారు.ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేరసేందుకు వైయస్ఆర్సీపీ హయాంలో పదిహేడు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు. ఇందులో అయిదు కాలేజీల నిర్మాణం పూర్తయ్యి, తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన వాటిల్లో నిర్మాణపనులు పూర్తిచేసి, తరగతులను ప్రారంభించాల్సి ఉంది. కానీ వాటిని కూడా ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్రప్రభుత్వమే లేఖ రాయడం దుర్మార్గం. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షంగా వైయస్ఆర్సీపీ యువతకు, విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వ దుర్మార్గపు విధానాలపై పోరాడాలి. అందుకోసం తలపెట్టిన యువత పోరులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మనమంతా కలిసి వచ్చే అన్ని విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలతో వైయస్ఆర్సీపీ నేతృత్వంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని అన్ని రాజబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

# యువతను నాశనం చేసి ఇప్పుడు నిరసనలా?జగన్ తీరుపై ఎమ్మెల్యే నెహ్రూ అసహనం

## వైసీపీ దుష్టపాలనను యువత అంతం చేశారు

ప్రజా భూమి జగ్గంపేట



వైసీపీ సాగించిన అరాచక పాలనకు రాష్ట్రంలోని యువత చరమగీతం పాడి జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా పాత్ర లేకుండా చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. జగన్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పనిచేసి ఎన్డీఏ కూటమి పార్టీల అభ్యర్థులకి అత్యధిక మెజార్టీలు ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ఈనెల 12వ తేదీన జగన్ చేపట్టబోయే ఫీజు పోరుపై నిరసన చేసే హక్కు లేదన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎన్డీఏ ప్రభుత్వం చేయటం లేదని నిరసిస్తూ దానిపై జగన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12వ తేదీన చేపట్టబోయే నిరసనపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. సీఎంగా పాలించిన ఐదేళ్లలో అరాచక పాలన సాగించాలని ఫీజు రీయింబర్స్మెంట్లు ఆయా విద్యా సంస్థలకు 4270 కోట్లు అప్పు ఉంచారని దానిని తమ ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత 700 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు. అలాగే 16వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేసామని చెప్పారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని మాత్రం కొనసాగిస్తామని చెప్పారు. జగన్ హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ధర్నా పిలుపునిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టేవారన్నారు. ప్రతిపక్ష పాత్ర ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం సరికాదని గతంలో అసెంబ్లీలో బోడేపూడి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, పి జనార్ధన్ రెడ్డి వాళ్లు సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. దుష్ట పాలనకు సమాధి కట్టిన జగన్ మారకపోవడం అవివేకతనానికి నిదర్శనం అని చెప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం 16లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే 2019లోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్ ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువజన మోసం చేశారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అమలు చేస్తామని నెహ్రూ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎండీ జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉండవల్లి వీర్రాజు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

## హాజరైన కాకినాడ జిల్లా ఇంచార్జి తుమ్మల బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ఈరోజు ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ తుమ్మల బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు,రాజనాల శ్రీను, కాకిలేటి బాబ్జి, ఉలిసి ఐరాజు,సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ, మాదారపు వీరబాబు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడి మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుంటున్న వీరవల్లి విష్ణుకు నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం

## ఎల్ ఓ సి లెటర్ అందించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన వీరవల్లి విష్ణుకు నాలుగు లక్షల రూపాయలు మోకాలు శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఎల్ వో సి లెటర్ ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా విష్ణు కుమారుడు శ్రీనుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ మా నాన్నగారు సంవత్సరం కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మోకాలు బాగా దెబ్బతిన్న కారణంగా హైదరాబాద్ లో గల అమర్ హాస్పిటల్ లో మోకాలు చిత్ర చికిత్స కు నాలుగు లక్షల రూపాయలు అవసరమవుతాయని చెప్పడం వెంటనే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి విషయం చెప్పగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో వారు మా నాన్నగారి చికిత్సకు అవసరమైన డబ్బులు ఏర్పాటు చేసేందుకు ఈరోజు ఎల్ఓసి లెటర్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్ బాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ఉంగరాల రాము, పరిమి బాబు, వీరం రెడ్డి కాశిబాబు, బుర్రి సత్తిబాబు, అనుకుల శ్రీకాంత్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్న బాబు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## మాతా రమాబాయి అంబేడ్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్ని బాధితులకు సాయం

ప్రజాభూమి, అమలాపురం




అమలాపురం రూరల్ మం డలం సమనస వద్ద రంగా పురం బాబునగర్ లో అగ్ని ప్రమాద బాధితులకు మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండే షన్ తన వంతు సహ యాన్ని అంద జేసింది. ఫౌండే షన్ ఛైర్ పర్సన్ పుణ్య మంతుల రజని ఆధ్వ ర్యంలో చల్లపల్లి, సింగరాయ పాలెం, అనాతవరంసభ్యులు సమ కూర్చిన నిత్యావసర వస్తువులు మరియు వస్త్రాలు మంగళవారం అందజేసారు ఈ సందర్భంగా పుణ్యమంతుల రజని మాట్లాడుతూ మనవతా దృక్పథంతో సభ్యుల సహకారంతో ఫౌండేషన్ తరపున ఆనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని , అలాగే దాతలెవరైనా మరింత మందిసహాయంచేయడానికి ముందుకొస్తే బాధితులకు భరోసా లభిస్తుందన్నారు. తమవంతుగా సాయం చేయడానికి ముందుకొచ్చిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్రాల సుజాత, జంగా తనూజ, అయితాబత్తుల భీమాబాయి, అయితాబత్తుల మంగ, కందేరి మణి పాల్గొన్నారు.

## గోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేత

ప్రజాభూమి, రామచంద్రపురం



ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి సోదరి శ్రీ శ్రీ శ్రీ గోగులాంబ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకుని భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి వెలంపాలెంలోగల అమ్మవారి ఆలయం వరకు శోభాయాత్ర గా వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ,శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని. సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వెలంపాలెం గ్రామ సర్పంచ్ టేకిముడి సుజాత సత్యనారాయ,కంచు మూర్తి బాబూరావు,గోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా రామకృష్ణ బాధ్యతలు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురంలో గల శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపల్ గా డా, సి.హెచ్.రామకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డా,ఎన్.శ్రీనివాస్ (ఎఫ్ఎసి) ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డా,సి.హెచ్ రామకృష్ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డా,సి. హెచ్ రామకృష్ణ మాట్లాడుతూ, ఈ కళాశాలకు ప్రిన్సిపల్ గా రావడం చాలా సంతోషంగా ఉందని, కళాశాల గదులు ,కళాశాల ప్రాంగణ పర్యవేక్షణ చేశానని ఇకపై కళాశాల అభివృద్ధి కొరకు మనమందరం కలిసి పని చేద్దామని తెలిపారు. అనంతరం నూతనంగా బాద్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ డా, సి.హెచ్.రామకృష్ణ ని కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పూలబొకేలు అందజేసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించి ఆహ్వానించారు.

## జిల్లా మలేరియా అధికారి గా నక్కా వెంకటేశ్వరరావు

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలేరియా అధికారిగా నక్కా వెంకటేశ్వరరావు మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర వారికి జాయినింగ్ నివేదికను సమర్పించి పదవి బాధ్యతలు స్వీక రించారు అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా మెజి స్ట్రేట్ ఆర్ మహేష్ కుమార్ వారిని వారి ఛాంబర్ నందు కలిసి మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్ఛం అందించారు వీరు ఉమ్మడి తూర్పు గోదావరి ఏజెన్సీ జిల్లా మలేరియా కార్యాలయం లోను, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నందు మరియు పదోన్నతి పై సీనియర్ ఎ%శీ%టోమె లజిస్ట్ గా ఎఫ్ ఆర్ టి సి కాకినాడ నుండి ఆంధ్రప్రదేశ్ కమీషనర్ అఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్, విజయవాడ వారి ఉత్తర్వులు మేరకు ఇంచార్జి జిల్లా మలేరియా అధికారిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా లోని సబ్ యూనిట్ ఆఫీసర్స్ అందరు పాల్గొన్నారు

## కరాటే పోటీల్లో వినాయక విద్యార్థికి బంగారు పతకం.

ప్రజాభూమి ,కాజులూరు.



అంతర్జాతీయ కరాటే పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి రాజేష్ బంగారు పతకంసాధించి నట్లు కాజులూరు వినాయక పాఠశాలకరస్పాండెంట్ టి.కిషోర్ తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 1, 2తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ కరాటీసబ్ జూనియర్స్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి వనుం చైతన్య రాజేష్కుమిటి విభాగంలో బంగారు పతకం, కటాస్విభగంలో కాంస్య పతకం సాధించాడని తెలిపారు. ఈసందర్భంగా రాజేష్ కి శిక్షణ ఇచ్చిన కరాటీ శిక్షకులుశేఖర్ ని మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్, మండల పరిషత్ అబివృద్ధి అదికారి జె.రాంబాబు, పాఠశాల కరస్పాండెంట్ తిరగాటి కిషోర్, పాఠశాల సిబ్బంది తదితరులు ఈసంధర్భంగా అభినందించారు.

## జై భీమ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్స్

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని అమలాపురంలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో ఏప్రిల్ 2 వ తేదీ నుంచి జిల్లా స్థాయి జై భీమ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించనునట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా లోగోను ఆవిష్కరించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు మొదటి బహుమతిగా 50,000 రెండో బహుమతిగా 25000 మూడో బహుమతిగా 10,000 అందజేయనున్నట్లు నిర్వాహకులు కుమ్మరి అభి, పెయ్యల సాయి, బదుగు అర్జున్ తెలిపారు

# ప్రమాదాల నివారణకు కార్యచరణ కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించడానికి గల హాట్ స్పాట్లను గుర్తించి వాటి నివారణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్ట ర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు పొంచి ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణ కొరకు చర్యలను బలోపేతం చేయడానికి అన్ని అంశాలను క్రోడీకరించాలని రహదారి ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలతో పాటుగా రహదారి భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నియంత్రణకు కలిసి పని చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో అవసరమైన వేగ నియంత్రణ ఏర్పాట్లు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని రోడ్డు భద్రతపై అవగాహన పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. క్రమ శిక్షణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట చేయాలని శిరస్త్రాణం ధరించడం అలవాటుగా మార్చుకొని ప్రతీ ఒక్కరు భాధ్యతగల పౌరులుగా మెలగాలన్నారు. సృష్టిలో ప్రాణానికి మించిన విలువైన ఆస్తి లేదని రహదారులపై జరిగే ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా రహదారుల భద్రత, రవాణా శాఖ సూచించిన నిర్దిష్ట ప్రమాణాలు వాహనదారులు తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. రహదారులపై వాహనాలతో ప్రయాణించే సందర్భంలో జరుగుతున్న ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాల న్నారు. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు తమ తమ సామాజిక మాధ్యమ ఖాతాలలో హెల్మెట్ వినియోగం ఆవశ్యకతపై ఎక్కువగా ప్రచారం చేయాలని సూచించారు. గత సమావేశంలో తీర్మానిం చిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు నిర్మాణ ఏజెన్సీలు ప్రతినిధులు తప్పనిస రిగా కమిటీ సమావేశాలకు హాజరుకావాలని ఆదేశించారు. వారు నిర్మించిన రహదారి నిర్మాణంలో తనిఖీల ద్వారా గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. 2025 లో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 117 రోడ్డు ప్రమాద కేసులు నమోదు అయ్యాయని ఈ ప్రమాదాలలో 39 మంది ప్రాణాలు కోల్పో యారన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు నిర్మా ణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, శాఖల అధికారులతోపాటు డీ ఆర్ సీసీ ఇతర భాగ స్వామ్య పక్షాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అధికారులు, స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరగకుండా పటిష్ట కార్యాచరణ అవస రమన్నారు. వివిధ ప్రాంతాలలో సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి మున్ముందు ప్రమాదాలు జరగాకుండా అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పేరూరు, కామనగరువు, ముమ్మి డివరం జంక్షన్ల వద్ద రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు. రహదారి ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి పెడుతూ ప్రమాదాల తీవ్రతను పూర్తిగా తగ్గించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, జాతీయ రహదారులు భవనాల శాఖ సిబ్బంది బి రాము, సాంకేతిక నిపుణులు, ఆర్డీవోలు డి అఖిల, పి శ్రీకాంత్, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక వర్గాల మధ్య వివాదం పరిష్కరించాలి: తహాశీల్దార్ పై చర్య తీసుకోవాలి

## కలెక్టర్ ఆఫీసు వద్ద గ్రామస్తుల ఆందోళన

ప్రజాభూమి అమలాపురం




సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెడుతున్న అమలాపురం తహసిల్దార్ ను సస్పెండ్ చేయాలంటు కలెక్టర్ కార్యాలయం వద్ద నడిపూడి గ్రామ ప్రజల మంగళ వారం ధర్నా చేపట్టారు.అమలాపురం రూరల్ మండలం నడిపూడి గ్రామంలో రెండు సామాజిక వర్గాల మధ్య ఉన్న భూవివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాల్సి ఉండగా రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ తలత్తే విధంగా తన కులానికి చెందినఒక సామాజిక వర్గానికి వత్తాసు పలుకుతున్న తహసీల్దార్ పై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ ప్రజలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సూర్యచంద్ర హరిజనసేన మరియు శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ వారికి 20 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ముంజవరపు సత్యనారాయణ మూడు సెంట్ల స్థలాన్ని దసరా ఉత్సవాలు చేసుకునేందుకు ఆలయ కమిటీకి ఇచ్చారని అందులోనే ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు . ఆ భూమి ప్రక్కనే దాదాపు 40 సెంట్లు గ్రామకంఠం భూమిని గన్నవరం వీఆర్వోగా చేస్తున్న మందా లక్ష్మణ్ రావు ఆక్రమించుకుని తన కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నాడని ఇదే క్రమంలో ఆలయ కమిటీకి దాత ఇచ్చిన మూడు సెంట్లు భూమి కూడా తనకు చెందుతుందని అనేక సార్లు ఆలయ కమిటీ వారి మీద ఘర్షణలకు దిగుతూ తప్పుడు ఫిర్యాదులు చేసేవారని వారు అన్నారు . ఈ క్రమంలో విచారణ నిమిత్తం మంగళవారం తాసిల్దార్ ఇరువర్గాలను భూమి వద్దకు రావాలని వీఆర్వో ద్వారా పంపించారన్నారు. శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ మరియు మంద లక్ష్మణరావు వర్గం భూమి వద్దకు వెళ్లగా అక్కడకు విచ్చేసిన తహసీల్దార్ ఏకపక్షంగా మాట్లాడుతూ ఒక వర్గాన్ని కించపరిచే విధంగా తన సామాజిక వర్గం అయినా మందా లక్ష్మణ్ రావుకు కొమ్ముకాస్తూ మాట్లాడారని ఆరోపించారు మండల స్థాయి అధికారిగా ఉన్న తహసిల్దార్ రెండు సామాజిక వర్గాల మధ్య వివాదాన్ని పరిష్కారం చేయాల్సింది పోయి ఘర్షణలు తలత్తే విధంగా అన్యాయంగా ఒక వర్గాన్ని సపోర్ట్ చేస్తూ వ్యవహరించడం అన్యాయమని వారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి భూమి ఆక్రమణదారులకు మద్దతుగా నిలిచిన తహసిల్దార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని దాత దానం చేసిన ఆలయ కమిటీ భూమికి రక్షణ కల్పించాలని తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న గన్నవరం వీఆర్వో మంద లక్ష్మణరావు పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ఆందోళనకు మద్దతుగా బీఎస్పీ అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరు మోహన్ బాబు పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు బుడితి దయ మహేష్, కుంచె రమేష్మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోసంగి శ్రీనివాసరావు గుమ్మల్ల శ్రీను కొండేపూడి రవి కొండేపూడి రాజు దుక్కుపాటి వెంకటరమణ ములపర్తి వెంకటేశ్వరరావు నీతి పూడి దుర్గా ప్రసాద్ జంగా సుమతి నాగ బత్తుల భారతి ములపర్తి కనకదుర్గ గోసంగి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ ముఠా యువత పోరు జగన్ ఇంటి ముందు చేయాలి.

## టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల.

ప్రజాభూమి, రామచంద్రపురం .



నేడు వైఎస్సార్ సీపీ తలపెట్టిన యువత పోరు వైసీపీ ముఠా జగన్ రెడ్డి ఇంటిముందు చెయ్యాలని టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల రిష్వంత్ రాయ్ అన్నారు.ఈమేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బుదవారం తలపెట్టనున్న వైఎస్సార్సీపీ చేపట్టే ' యువత పోరు' కార్యక్రమం పోస్టర్ను వైసీపీ దొంగల ముఠా అంతాకలిసి విడుదలచేయడాన్ని ఆయన తప్పుపట్టారు.ఐదేళ్లలో గుర్తుకు రాని రీయింబర్స్మెంటు, వసతి దీవెన జగన్మోహన్రెడ్డి కి ప్రతిపక్షంలో ఉండగా గుర్తొచ్చిందా?అని ధ్వజమెత్తారు.2014-2019 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ చేస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికే ఇవ్వడాన్ని గుర్తు చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ -రూ.2,832 కోట్లు, అలాగే వసతి దీవెన బకాయిలు -రూ.989 కోట్లు,పీజీ ఫీజ్ రీయింబర్స్మెంట్ -రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టి,ఫీజులు కూడా విడతల వారీ చెల్లింపులు అని చెప్పి, నాడు కాలేజీలకు అంగీకరించకపోవడం ఏంటని అన్నారు.దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను పెద్ద కాలేజీలకు దూరం అయ్యారని ఈ పాపం నీది కాదా జగన్ రెడ్డిది కాదా అని ప్రశ్నించారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందని గుర్తు చేశారు.వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తమ ప్రభుత్వం తీసుకున్నదని తెలిపారు.2024 జనవరిలో విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలని జగన్ ఇవ్వకుండా ఎగ్గొడితే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, ఆబకాయిలని విడుదల చేస్తూ, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారని తెలిపారు అలాగే రైతుపోరు అన్నారు అట్టర్ ఫ్లఅప్ అయిందని, అయినా సిగ్గులేన రాజకీయ నేత జగన్ రెడ్డికి బుద్ధి రాదని ఆయన విమర్శించారు .ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారనీ ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.

## స్కూల్ బస్ బోల్తా 9 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

### క్షతగాత్రులను పరామర్శించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట స్వామి వివేకానంద స్కూల్ కు చెందిన బస్సు బోల్తా, బస్సుబోల్తా పడిన సమయంలో 13 మంది విద్యార్థులు బస్సులో ఉండగా 9 మందికి స్వల్ప గాయాలయ్యాయి. హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో అందులో ఇద్దరు విద్యార్థులు కి తీవ్ర గాయలు కావడంతో రాజమండ్రి సాయి హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హుటా హుటిన జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి ఆసుపత్రి వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. బస్సు బోల్తా ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో కాండ్రేగుల జనసేన నాయకులు గంధం శ్రీనివాస్, రాంచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ గారు,మాధవు వీరబాబు, రాజనాల శ్రీను, మొగిలి గంగాధర్, కనకరాజు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభ భద్రత ఏర్పాట్లుపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష

### జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో కలసి సభా ప్రాంగణం పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా మార్చి 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. సోమవారం సాయంత్రం చిత్రాడ దగ్గరి సభా స్థలిని పరిశీలించారు. సభకు తరలి వచ్చే లక్షలాది కార్యకర్తలు, అభిమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపులు, నిర్దేశిత పార్కింగ్ స్థలానికి వాహనాలు తేలికగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ చేస్తున్న ఏర్పాట్లను అధికారులకి తెలియచేశారు. అనంతరం ప్రధాన వేదిక, డీ జోన్, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ, మీడియా గ్యాలరీ, వీఐపీ గ్యాలరీలను పరిశీలించారు. సభా ప్రాంగణంలోనూ, హైవే వెంబడి సీసీ కెమెరాలు ఏర్పాటు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ చిలకలపూడి పాపారావు, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి ఎంపీడీవో రెడ్డయ్య సస్పెండ్

ప్రజాభూమి ఒంటిమిట్ట

ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో సుమారు 6 లక్షల నిధులు దుర్వినియోగం ఆరోపణపై ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో రెడ్డయ్యను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సస్పెండ్ చేసినట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు 15 ఆర్థిక సంఘం సుమారు 15 లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణపై ఐదు మందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసింది.

## భార్గవి అనే విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి కారణమైన కేజీబివి అధ్యాపకులపై కఠినచర్యలు తీసుకోవాలి సీపీఐ డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:




కలసపాడు మండలం పెండ్లిమర్రి దగ్గర ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 10వ తరగతి చదువుతున్నవిద్యార్థిని భార్గవి సోమవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో పాఠశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలుసుకున్న సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్,, మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ కలసపాడు మండల కార్యదర్శి సునీల్ ,లు విలేకరుల సమావేశంలో కె జి బి వి పాఠశాల అధ్యాపకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం చాలా బాధాకరమన్నారు.తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని భార్గవి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని , అధ్యాపకులకు సమస్య రాకుండా, విద్యార్థిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు సరైన పద్ధతి కాదని విద్యార్థి ఐదవ తరగతి నుండి స్కూల్లోనే చదువుతూ ఉండేవని తల్లిదండ్రులు పిల్లల పోషణ కోసం పొట్ట చేత పట్టుకొని వేరే ప్రాంతాలకు వెళ్లడం వలన, ఇలాంటి ఆలోచన చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. విద్యార్థికి ఎలాంటి ఘటన జరిగితే అధ్యాపకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న వైయస్సార్సీపి అధికార ప్రతినిధి శ్యామల

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానాన్ని ముందే రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని మంగళవారం వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల ఆమె భర్త దర్శించుకున్నారు. వీరికి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో సిబ్బంది ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద్ అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వారిని సన్మానించి నూతన సంవత్సర క్యాలెండర్ ను తీర్థ ప్రసాదలను అందజేశారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కాలజ్ఞానం విశేషాలను తెలియజేశారు. వీరి వెంట బద్వేల్ జెడ్పిటిసి పోలిరెడ్డి, అమగం పల్లి ప్రభాకర్ రెడ్డి, ఆమగంపల్లి సర్పంచ్ సురేష్, బ్రహ్మంగారిమఠం వైఎస్ఆర్సిపి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, యల్లటూరు శివారెడ్డి,తదితరులు వున్నారు..

## యువత పోరును విజయవంతం చేద్దాం
### వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




12న కడపలో జరిగే యువత పోరు'తో ప్రభుత్వా న్ని ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జరిగే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజ న విభాగం అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు .ఈ సందర్భంగా పులివెందుల వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, యువతను నిలువునా మోస గించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేం దుకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చా రు అని ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభు త్వం దిగివచ్చేవరకూ పోరాడుతాం అని అన్నారు కడప లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా వర్గాల ప్రజలు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టర్‌కు మెమోరాండంను సమర్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థుల తల్లితండ్రులు భాగస్వామ్యం కావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ పులివెందుల మండల అధ్యక్షుడు రాజేష్,నంద, వాలంటరీల విభాగం అధ్యక్షుడు మిత్ర ఆనంద్ , వికలాంగుల అధ్యక్షుడు భాస్కర్,డాక్టర్ పాపన్న రాయల్ ,తొండూరు,మండల యూత్ నాయకులు అది కేశవరెడ్డి ,అప్పస్వామి,ఖాదర్, అబ్దుల్, సలీం,కార్తీక్, మహమ్మద్ ,బద్రి చరణ్, ఇంతియాజ్, సుభాన్ తదితరులు యువ నాయకులు పాల్గొన్నారు.

## మాల మహానాడు చంద్రాయుడు మీద దాడి చేసిన వారిని శిక్షించాలి
### జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



స్థానిక పోరుమామిళ్ల అంబేద్కర్ భవన్లో పత్రిక విలేకరులతో మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావులు మాట్లాడుతూబద్వేల్ నియోజవర్గంలోని పోరుమామిళ్ల మండలంలో మాల మహానాడు బద్వేల్ గౌరవ అధ్యక్షులు పై ముత్యాల చంద్రాయుడు అనే దళితుడని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. వెంటనే పోలీస్ అధికారులు ప్రభుత్వము కేసు నమోదు చేసి దాడి చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. భవిష్యత్తులో మా దళితుల మీద దాడి చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము దళితులు అంటే చిన్న చూపు చూస్తే ఎంతటి వారనైనా ఉపేక్షించం అని మేము పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము. ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు. బద్వేల్ డివిజన్ అధ్యక్షులు వంకెల సుబ్బరాయుడు. బి కోడూరు అధ్యక్షులు విజయరావు. టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు. ఇండ్ల రామా సుబ్బయ్య, బుద్ధిష్టి సంఘం జిల్లా అధ్యక్షులు. బి కోడూరు మండల అధ్యక్షులు విజయరావు .గుర్రప్ప మండల ప్రధాన కార్యదర్శి. షేక్ అబ్దుల్ ఖాదర్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్ కుమార్ , వికలాంగుల అధ్యక్షులు చిన్నతదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ప్రసవాలు చేస్తున్న ఆసుపత్రి సీజ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక విజయ నగరం వీధిలో అనుమతులు లేకుండా కాన్పులు, సిజేరియన్స్ చేస్తున్న ఫ్లోరెన్స్ ఆస్పత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ శివప్రసాద్ రెడ్డి చెప్పారు. జనరల్ ఫిజీషియన్ వైద్య సేవలకు మాత్రమే అనుమతి తీసుకుని ఆపరేషన్ థియేటర్ ను నిర్వహిస్తున్నారని ఆధారాలతో సహా తేలిందన్నారు. గతంలో కూడా ఇదే తరహాలో హాస్పిటల్లో సీజ్ చేసినట్లు అధికారి చెప్పారు. అయితే సీజ్ చేయడానికి వచ్చిన అధికారులతో ఆసుపత్రి నిర్వాహకులు వాగ్వాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో డిఈఎంఓ భారతి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, ప్రొద్దుటూరు అర్బన్ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆలీం పాల్గొన్నారు.

## శ్రీ కాశిరెడ్డి నాయన పుణ్యక్షేత్రం వసతి గృహాలను కుల్చివేస్తుంటే మంత్రి పవన్ కళ్యాణ్ చోద్యం చూస్తున్నారు

### వైయస్ ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కాశినాయన మండలం శ్రీ అవధూత కాశినాయన పుణ్యక్షేత్రాన్ని వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళవారం యాంకర్ శ్యామల సందర్శించారు. ఇటీవల జ్యోతి క్షేత్రంలో కూల్చివేసిన వసతి గృహాలను ఆమె పరిశీలించారు.. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుణ్యక్షేత్ర వసతి గృహాలు కూల్చివేస్తుంటే అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావం అయిపోతే ఏమైనా జ్యోతి క్షేత్రం పై చూస్తారేమో అన్నారు.. కాశి నాయన క్షేత్రంలో వసతి గృహాలను కూల్చడం బాధాకరమన్నారు.. ఆకలి అన్నవారికి నిత్యం అన్నదానం చేసే జ్యోతి క్షేత్రాన్ని పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా కాపాడాలని వారు పిలుపునిచ్చారు.. గత ప్రభుత్వ నాయకులు అటవీ భూములను మినహాయింపు చేయాలని అన్నారు తప్ప కూల్చివేత వరకు తీసుకురాలేదని వారన్నారు.. గతంలో ఎంపీ అవినాష్ రెడ్డి 13 హెక్టార్లు మినహాయింపు ఇవ్వాలని కేంద్ర మంత్రి భూపేష్ యాదవ్ కు ప్రత్యేక లేక రాశారన్నారు.. కాశినాయన క్షేత్రంలో నాలుగు గోడలు రెండు కిటికీలు పగలగొట్టడం కాదు ఇది లక్షల మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం అన్నారు. నేను ఇక్కడ ఏ కులాల గురించి మతాల గురించి మాట్లాడడం లేదని జ్యోతి క్షేత్ర పరిరక్షణ కోసం మాట్లాడుతున్నామన్నారు.. జ్యోతి క్షేత్రానికి అనుసంధానంగా దాదాపు 600 ఆశ్రమాల నడుస్తున్నాయని వాటన్నిటిని కూల్చివేస్తే ఆ ఆశ్రమాలను నమ్ముకుని బ్రతికే నిరాశ్రేయుల పరిస్థితి ఏంటి అని వారు ప్రశ్నించారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జ్యోతిక్షేత్ర సమస్యను పరిష్కరించకపోతే ఎంతవరకైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాశి నాయన మండలం కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ వ్యతిరేక సదస్సు జయప్రదం చేయండి. సిపిఎం

### కడప ఈటీఎఫ్ ఆఫీసులో జరిగే నిరుద్యోగ సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్లలో కడప ఈటీఎఫ్ ఆఫీసు నందు నిరుద్యోగ సదస్సు జయప్రదం చేయాలని సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామనురు శ్రీనివాసులురెడ్డి, షేక్ గౌసియా భేగం కుమార్ స్వామి రెడ్డి సీపియం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు వారు సంయుక్తంగా పామాట్లాడుతూ....మార్చి 14వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కడప నగరంలోని బాలాజీ నగర్, ఎస్వి డిగ్రీ కళాశాల వద్దనున్న యుటిఎఫ్ భవన్ నందు జరుగు 'నిరుద్యోగ వ్యతిరేక సదస్సు' కు పెద్దసంఖ్యలో నిరుద్యోగ, విద్యార్థి యువతీ, యువకులు, ప్రజా అనుకూల మేధావులు హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అన్నారు ,షేక్ గౌసియా మాట్లాడుతూ.. .సంపాదించడానికి ఎటువంటి మార్గంలేని వ్యక్తులను నిరుద్యోగులు అంటారు. నేడు దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. గ్రామీణ ప్రాంతాలలో కాయకష్టం చేసే యువతీ, యువకులు పనులు లేక వలసలు పోతున్నారు. చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 'అన్నీ వున్నా అల్లుడినోట్లో శని' అన్న చందంగా దేశంలోని ప్రజల శ్రమశక్తితో సృష్టిస్తున్న సంపదను 2022-23 "ప్రపంచ అసమానతల నివేదిక" ప్రకారం 1% సంపన్నులకు 22.6% ఆదాయాలను, 40.1% దేశసంపదను సొంతం చేసుకుంటున్నారని గణాంక లెక్కలతో రుజువుచేశారు. యన్ భైరవ ప్రసాదు మాట్లాడుతూ బిజెపి పాలకులు యువతకు ఉపాధి కల్పించకుండా మత ఉన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. నేటి యువతరం ఆలోచించి దేశంలో నిరుద్యోగ సమస్యను అర్థం చేసుకొని సరైన వైఖరిని తీసుకోవాల్సిన బాధ్యత ముఖ్యంగా విద్యాధికులైన యువతీ, యువకులపై మరింత ఎక్కువగా ఉంది. మూడవసారి ప్రధాని అయిన నరేంద్రమోడీ ఎన్నికల వాగ్దానం ప్రతియేడు కోటి మందికి ఉద్యోగాలు, 'మేక్ ఇన్ ఇండియా' నినాదం బూటకమని తేలిపోయింది. రాష్ట్రంలో ఖాళీగా వున్న 2లక్షల 38వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న బాబు ఎన్నికల వాగ్దానం మాటతప్పారు. "అగ్నిపథ్" పేరుతో చివరికి సైన్యంలో కూడా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రిక్రూట్మెంట్స్ దేశ భద్రతకు ప్రమాదంగా పరిణమిస్తోందిఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుండాల శ్రీనివాసులు కుసులూరి రవి పాల్గొన్నారు.

## బీజేపీ లో కష్టపడిన వారికే గుర్తింపు- ఎమ్మెల్సీ గా సోమువీర్రాజు నియామకం పై హర్షం

### - బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గాలి హరిప్రసాద్


ప్రజాభూమి, వేంపల్లె



బీజేపీ లో కష్టపడిన వారికి గుర్తింపు వస్తుందంటానికి సోమువీర్రాజు నిదర్శనం అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి నుండి బీజేపీ అభ్యర్థి గా సోమువీర్రాజు ఎంపికపై స్థానిక బీజేపీ నేతలతో కలసి స్వీట్లు పంచుకుని హర్షంవ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత తో పాటు నమ్మిన సిద్ధాంతం కోసం అంత్యోదయ స్ఫూర్తితో గత 45సంవత్సరాల నుండి బీజేపీ లో కొనసాగుతూ ప్రభుత్వాలా వైఫల్యలపై, ప్రజా సమస్యల పరిస్కారమే ధ్యేయం గా అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి సోమువీర్రాజు అని అన్నారు. ఆయన రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కేంద్ర ఆదినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు సౌభాగ్యలక్ష్మి, మునగల వెంకట రమణ, ప్రసాద్రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ప్రసాద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన కొవ్వూరు రమేష్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్ రెడ్డి ఆయనకు కాలేయ మార్పిడి ఆపరేషన్ జరిగి 23 సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు 2002లో కాలేయ సమస్య వచ్చిందని, ఈ నేపథ్యంలో చాలా ఆసుపత్రులకు తిరిగానని, కానీ భారతదేశంలో వైద్యులు ఈ కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసే సదుపాయాలు లేవని, లండన్ కు వెళ్లాలని సూచించారని గుర్తు చేశారు. కానీ అది ఖర్చుతో కూడిన వ్యవహారం కావటంతో తాను ఆలోచిస్తున్న తరుణంలో హైదరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు అక్కడ శస్త్రచికిత్స చేస్తామని, తానే మొదటి వ్యక్తి అయిన భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారని, తనకు శస్త్రచికిత్స జరిగిన మార్చి 11న తాను ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, ఈ తరుణంలోనే ఈ పండ్లు, బ్రెడ్ పంపిణీ చేపట్టానని వివరించారు. ఇటీవలే పులివెందులకు చెందిన చిన్నారికి శస్త్రచికిత్స సమయంలో ఆర్థిక సహాయం చేశానని, ప్రొద్దుటూరు నుండి ఎవరైనా కాలేయ మార్పిడి వంటి శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వుండి ఆర్థిక సమస్యతో బాధపడుతూ వుంటే తాను ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ బాబు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్, కొవ్వూరు కృష్ణ చైతన్య రెడ్డి, నటకల సతీష్, రామకృష్ణ, ఆరవేటి సుబ్బయ్య, ప్రభాకర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సిరి ధాన్యాలతో ఆరోగ్య పదిలం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



సిరి ధాన్యాల తో ఆరోగ్య పదిలంగా వుంటుందని కృషి రత్న, పద్మ శ్రీ పురస్కార గ్రహీత, స్వతంత్ర ఆహార ఆరోగ్య శాస్త్రవేత్త, మిల్లెట్ మ్యాన్ అఫ్ ఇండియా డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు. మంగళవారం మండలంలోని నరసింహాపురం గ్రామంలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో సిరి ధాన్యాలే సంపూర్ణ ఆరోగ్యం - ఈ ఒకే ఒక్క మార్పుతో నూరేళ్ల ఆరోగ్యం అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఖాదర్ వలి సిరి ధాన్యాలు - వాటి విశిష్టత, ఏ రోగాలకు ఏ సిరిధాన్యం తినాలి, ఏ కాషాయం తాగాలి, అంబలి విశిష్టత, ఎలా తయారు చేసుకోవాలి మొదలగు విషయాలు గూర్చి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యంగా వరి బియ్యం, గోధుమలు, చెక్కర, కాఫీ, టీ ప్రతి నిత్యం తీసుకోవడం వలన నేటి మానవులకు రొగనిరోధక శక్తి నశించి రోగాల భారిన పడుతున్నారని, కనకు వీటిని పూర్తిగా మాని సిరి ధాన్యాల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. పూర్వం మానవులందరు సిరిధాన్యాలు మాత్రమే తినేవారని, అందుకే వారు సంపూర్ణ ఆరోగ్యంతో హాస్పిటల్స్ కు వెళ్లకుండా నిండు నూరేళ్లు ఏ రోగం బారిన పడకుండా జీవించారని, కానీ నేటి మనవులు సిరిధాన్యాలు పూర్తిగా మరిచిచారని, వంటకూడా ఇంట్లో వండడం మానేసి జొమాటో, స్విగ్గి ద్వారా మాంసాహార బిర్యానీలు, ఫాస్ట్ ఫుడ్స్, పిజ్జా, బర్గర్ , మొదలగు వాటిని నిత్యం తినడం వలన అనేక భయంకరమైన రోగాల బారిన పడుతున్నారని వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు డాక్టర్ ఖాదర్ వలి, ఉష దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ జి.హుస్సేన్ రెడ్డి, పర్యావరణ ప్రొద్దటూరు వ్యవసాయ అభ్యాసకుడు పి.కిషోర్ చంద్ర, వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కె. లావణ్య కుమారి, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వి.వి.ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ రజనీకాంత్ రెడ్డి , హెచ్.ఓ.డి లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## 14న ఆవిర్భావ దినోత్సవానికి జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



కాకినాడ జిల్లా పరిధిలోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యేగా పట్టం కట్టిన పిఠాపురంలో ఈ నెల 14 న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి పులివెందుల నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జనసైనికులు సభకు చేరుకొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పండుగలా జరుపుకునే కార్యక్రమం ఈ "జనసేన పార్టీ ఆవిర్భావ సభ" అని, ఇందుకు కేంద్ర స్థాయిలో పార్టీ బలాన్ని జనసేన నాయకుల సత్తాని చాటిచెప్పే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జనసేన పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఎటువంటి ఇబ్బందులు పడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రతి జన సైనికుడికి కూడా సంబంధిత సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు మీ వివరాలను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ దగ్గర ఆధార్ కార్డుతో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు... మరిన్ని వివరాలకు సెల్ : 9440305962 నెంబర్ కు పోన్ చేయాలని సూచించారు.

ప్రజాభూమి



## వాటర్ ట్యాంకులు పరిశీలించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, అదేవిధంగా ప్రకాశం జిల్లా ప్రధాన మహిళా ప్రధాన కార్యదర్శి మధ్య లక్ష్మి ఆధ్వర్యంలో ఈరోజు మార్కాపురం టౌన్ లో గల పెద్ద వాటర్ ట్యాంక్ ని విజిట్ చేయడం జరిగింది.. దాంట్లో భాగంగా వాటర్ ట్యాంక్ సుద్ధ ఎన్ని నెలల తర్వాత చేస్తున్నారు, దాని ప్రకారం ఫిల్టర్ ఎన్ని విధాలుగా చేస్తున్నారు, అదేవిధంగా సిబ్బందిలు డ్యూటీ సిస్టం ఎలా, మార్కాపురం వార్డులకు ఎన్ని రోజుల తర్వాత వాటర్ ఇస్తున్నారు. ఇప్పుడు వేసవికాలం రావటం, గనుక ధూపాడ్ లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ వాటర్ కంట్రోల్ పెట్టుకుంటూ, త్రాగునీటికి మార్కాపురంలో తక్కువ కాకూడదు అని అక్కడ ఆఫీసర్స్ కు చెప్పడం జరిగింది. అదేవిధంగా , మార్కాపురంలో పలకల పరిశ్రమ, అదే విధంగా షాపింగ్ మాల్స్, అదేవిధంగా మార్కెట్, కానీ చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల నుంచి పనిచేయుటకు, ప్రజలు తరలిరావడం జరుగుతుంది .త్రాగునీటికి తక్కువ లేకుండా శుద్ధమైన నీళ్లు ఇస్తారు ,అని కూడా ఆఫీసులో చెప్పడం జరిగింది .అదేవిధంగా మార్కాపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి , దగ్గర కూడా , ఈ విషయం చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ టీం బాగా పనిచేస్తుంది అదేవిధంగా సిద్ధమైన త్రాగు నీళ్లు,ప్రజలకు అందించాలని, ఆరోగ్యాలు బాగా ఉండాలని, ఎమ్మెల్యేదగ్గరకోరుకోవడం ,జరిగింది,కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొర్రిబోయిన చిన్నయ్య సీనియర్ నాయకులు పర్మిషన్ టౌన్ జనరల్ సెక్రెటరీ సతీష్ ,నాయకులు శేఖర్ పాల్గొనడం జరిగింది ధన్యవాదాలు.

## 'యువతపోరు అంటూ కొత్తనాటకం, విద్యార్థులు వైసీపీ మాయలో పడవద్దు
### బీజేపీ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం విధ్యావ్యవస్థని సమూలంగా నాశనం చేసిన వైసీపీ నేతలు యువత ఫీజు పోరు అంటూ కొత్త నాటకానికి తెరలేపారని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు. వైసీపీ నేతల పాలనాతీరు కారణంగా చాలావరకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి హయాంలో విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా వారి జీవితాలతో ఆటలాడారని విమర్శించారు. ఈ సందర్భంగా కొన్ని లెక్కలతో సహా వివరించారు. మరోవైపు గత పాలనలో పెట్టిన బకాయిలు కూడా క్రమ పద్ధతిలో విడుదల చెయ్యడానికి కాలేజీలతో మాట్లాడి విడతల వారీగా ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేసారు.. అయితే ఇవేవి పట్టించుకోకుండా విద్యార్థులని రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధికి వైసీపీ నేతలు యత్నిస్తున్నారని వారి మాయలో పడవద్దని సూచించారు. మరోవైపు మూడు దశల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల దశ మార్చేస్తానంటూ గొప్పలు చెప్పిన జగన్ నాడు నేడు కార్యక్రమం ప్రారంభించి రెండో విడత పూర్తి చేయలేదన్నారు. ఈ కారణంగా చాలాచోట్ల విద్యార్థులు అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని.. జగన్ వైఖరితో వందలాది ఎయిడెడ్ స్కూళ్లు కాలగర్భంలో కలిసిపోయాయని ఆరోపించారు. విధ్యావ్యవస్థని ఇన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టి నేడు వారికోసమే తాము పోరాటం చేస్తున్నామనడం బాధాకరమన్నారు ఏలూరి రామచంద్రారెడ్డి.

## భూపతి పల్లి బొందలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది
### మిరప పంటను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు


ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలంలోని భూపతిపల్లి, బొందలపాడు గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు.భూపతిపల్లి, బొందలపాడు గ్రామాల రైతుసేవాకేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మే నెల యందు రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంతమవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సీడీపై ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొందలపాడు, భూపతిపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది రమణీ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మహిళలను సన్మానించిన తారాపతి రెడ్డి..!

ప్రజాభూమి, చంద్రగిరి:



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం ,పాకాల మండలం, పాకాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం గాదంకి పంచాయతీ, బత్తినివారిపల్లికి చెందిన తారాపతి రెడ్డి బ్రదర్స్,కుటుంబ సభ్యులు కలిసి పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబురెడ్డి ని కార్యాలయంలో శ్యాలువా కప్పి,పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఈ.ఓ.పి.ఆర్.డి శశిరేఖ,ఏ.పీ.ఓ కళ్యాణి,సెక్రటరీ పుష్పలత,గాదంకి సచివాలయ మహిళా అధికారులను,సిబ్బందిని శ్యాలువాతో కప్పి సన్మానించారు.అనంతరం స్వీట్లు బాక్స్ లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బట్టు బాలశేఖర్ రెడ్డి,బట్టు తులసిరెడ్డి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పానెల్ ఛైర్మన్ గా ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రొద్దుటూరు వాసి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మంగళవారం శాసనమండలి ప్యానల్ ఛైర్మన్ గా వ్యవహరించారు. శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు అందుబాటులో లేని సమయంలో ప్యానల్ చైర్మన్ హెూదాలో శాసనమండలిని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ నడిపించారు. ఒక బీసీ వర్గానికి చెందిన ఒక వ్యక్తిగా తాను పానెల్ చైర్మన్ స్థానంలో కూర్చుని శాసనమండలిని నిర్వహించేందుకు అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## మార్కాపురం రైల్వే స్టేషన్ రోడ్డు :గుంతల మయం పట్టించుకోని ఆర్ & బి అధికారులు

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం పట్టణంలో అడుగు పెట్టే ముందు.అబ్బో మార్కాపురం బాగా అభివృద్ధి చెందిందే"అని చెప్పేందుకు వీలు లేకుండా పోయింది, నిజమే అభివృద్ధి అంటే, ఎత్తైన నాలుగు అపార్ట్మెంట్ లు, రోడ్డు పక్కన పార్కు చేసి ఉన్న నాలుగు కొత్త కార్లుకావుమార్కాపురం ఎస్టేట్ నుండి రేడియో స్టేషన్ వరకుగతుకులమైన (మరి ఘోరంగా) రహదారిని చూస్తే ఈ ప్రాంత అభివృద్ధి ఏ పాటిదో, చెప్పకనే అర్థం అవుతుంది,ఈ రహదారి గుండానే రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, మంత్రులు, రాకపోకలు సాగిస్తుంటారు వారికి గుంతలమయం అయి ఉన్న ఈ రహదారి కనబడక పోవడం విశేషం ఈ రోడ్డుపై వెళ్లే ప్రతి వాహన చోదకుడు ప్రభుత్వనికి ఏదో ఒక రూపంలో పన్ను చెల్లిస్తూనే ఉంటాడు, అయినా తీసుకునే పన్ను కు తగ్గట్లు రోడ్ల సౌకర్యం లేదు, టోల్ గేట్ వద్ద ముక్కుపిండి మరీ పన్నులు వసూలు చేస్తారు కానీ ఎస్టేట్ నుండి రైల్వే స్టేషన్ వరకు హైవే అథారిటీ వారు వీధి దీపాలు వెలిగించడం లేదు విద్యుత్ స్తంభాలు రెక్కలు విరి చిన గబ్బిలాల వలే ఉన్నప్పటికీ విద్యుత్ దీపాలు వెలగడం లేదు,ప్రజలు ఎంత కష్టపడుతున్నారు రాజకీయ నాయకులకు ఉన్నత అధికారులకు అర్థం కావడం లేదు,నిక్కచ్చిగా చెప్పాలంటే వీరికి ప్రజలు తిడుతున్న తిట్లు అన్ని ఇన్ని కావుఒక్కసారి ఆలోచించండి దీపాలు వెలుగుతున్నాయా,రోడ్లు బాగున్నాయా, ఆత్మ విమర్శ చేసుకోండి,ఇది ప్రజల తరుపున గుంతల మయమైన చెరువు కట్టపై నుండి ప్రతిరోజు వందలాది వాహనాలు తిరుగుతున్నాయి వాటిలో ఆటోలు ,స్కూలు బస్సులు, ద్విచక్ర వాహ నాలు, అంబులెన్సులు, ఇలాంటివి. ఎన్నోఉన్నాయి. గుంతలను తప్పించపోయి అదుపుతప్పి చెరువు లోకి దూసుకు వెళితే ఎంత ప్రాణ. నష్టమో, క్షత గాత్రులు గామిగిలితే ఎంతకష్టమో, గమనించండి, అని ప్రజలు అంటున్నారు

## శ్రీ కాశిరెడ్డి జ్యోతి క్షేత్రం లో కట్టడాలు కూల్చడం దారుణం: మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



శ్రీ అవధూత కాశి నాయన ఆశ్రమం జ్యోతి క్షేత్రంలో భక్తులు నిర్మించిన భవనాలను కూల్చడం. దారుణమని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాశి నాయనా చాలా మహిమ కలిగిన యోగి అని ఆయన ఉన్నప్పుడు పాతబడిన అనేక దేవాలయంలో పునరుద్ధరించడం ఆయన ఆశ్రమాలు కట్టించడం ఆయన యోగ సమాధిలో పోయిన తర్వాత రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వందలాది.కాశి నా యన ఆశ్రమాలను భక్తులు నిర్మించి నిత్య అన్నదానం కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయి. ఈ ప్రాంతంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తర్వాత . అంత మహిమ గలిగిన వ్యక్తి శ్రీ అవధూత కాశినాయన అని ఇక్కడి భక్తుల విశ్వాసం ప్రతిరోజు జ్యోతి క్షేత్రంలో వద్దలాదిమందికి భోజన వసతులు మరియు ఆంధ్రప్రదేశ్ నుండే కాకుండా తెలంగాణ. కర్ణాటక. చెన్నై నుండి ఆయన భక్తులు లక్షలాదిమంది భక్తులు వస్తూ ఉంటారని 6ు12ు1995 వ సంవత్సరములో జ్యోతి క్షేత్రంలో యోగ సమాధిలో కూర్చున్నారని ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఆరాధన ఉత్సవంలో లక్షలాదిమంది ప్రజలు రావడం జరుగుతున్నదని గతంలో మంత్రిగా పనిచేసిన బిజీ వేముల వీరారెడ్డి రోడ్డు సౌకర్యం కరెంటు తీసుకురావడం అభివృద్ధికి పాటుపడాలని ఆ తరువాత. డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే గా అయిన తర్వాత ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు ఎంపీ నిధులు ఎండోమెంట్ నిధులతో అలా అభివృద్ధికి ఎంతో.కృషి చేశారని దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేశారని చేశారని. ఇప్పుడు పార్టీలకు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కాశి నాయన ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మాత్యులు. సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించే దానికి కృషి చేయాలని అన్నారు. బ్రహ్మంగారి మఠం. శ్రీ గిరిజానంద స్వామి ప్రత్యేక శ్రద్ధతో కూల్చి వెళ్తాను ఆపేదానికి.నిలబడ్డారని ఇప్పుడు ఆయన ద్వారా పీఠాధిపతులతో సమావేశం చేసి ఆలయ నికి వచ్చి జరిగిన కుల్చి పేతలపై ఒక నిర్ణయం తీసుకుంటారని అలాగే బిజెపి విశ్వహిందూ పరిషత్. ఆర్ఎస్ఎస్. బజరంగ్దళ్ వారు కూడా ఈ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని. పురాతన కాలం నుండి ఆలయాలు అడవుల్లో రిజర్వు ఫారెస్ట్ లో ఉన్నాయని. ఇప్పుడు నేషనల్ హైవేకు రోడ్డు కోసం రిజర్వ్ ఫారెస్ట్ లోనే రోడ్లు వేయడం జరుగుతున్నదని కావున. ఇది లక్షలాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండకూడదని ఆయన కోరారు అలాగే అధికారులకు ఒత్తిడి వల్ల పోలీసులు ఫారెస్ట్ అధికారులు పై అధికారుల ఒత్తిడితో వారు చేస్తున్నారని వారికి పై అధికారుల నుండి మళ్లీ ఆదేశాలు రాకుండా చూడవలసిన బాధ్యత అధికార పార్టీపై ఉన్నదని ఆయన అన్నారు

## నకిలీ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



నకిలీ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాళ్లమాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రఘురామయ్య అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లమాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ( భారతీయ ప్రమాణాల సంస్థ) వారి ఆధ్వర్యంలో స్టాండర్డ్స్ క్లబ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి స్టాండర్డ్ క్లబ్ సభ్యులు డి.వి. సుబ్బానాయుడు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పి స్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు నకిలీ వస్తువుల పట్ల అవగాహన కల్పించారు. విద్యా ర్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంకాల్ కొండయ్య, రమణ, సుబ్రహ్మణ్యం, శివప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జానపద జాతీయ సదస్సులో డాక్టర్ మూలె కు సన్మానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



తిరుపతిలో మార్చి 8,9,10 తేదీలలో సంస్కృత విశ్వ విద్యాలయంలో జరిగిన జాతీయ సదస్సులలో డాక్టర్ మూలె రామముని రెడ్డిని సన్మానించారు. రాయలసీమ జానపద కళా వైభవం అంశం పై ఆయన పత్ర సమర్పణ చేశారు. ఈ సదస్సులకు సంస్కృత విశ్వ విద్యాలయ ఉప కుల పతి అధ్యక్షత వహించారు. సదస్సులలో కుప్పం, కేరళ, కలకత్తా, ఒరిస్సా, తమిళ నాడు, కర్ణాటక, కోజికోడ్ ప్రాంతాల నుండి జానపద పరిశోధకులు హాజరై పత్ర సమర్పణ చేశారు. ఈ సదస్సులు దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ తిరువనంత పురం, దక్షిణాది భాషల సంస్థ మైసూర్, మరియు సంస్కృత విశ్వ విద్యా లయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగాయి. సదస్సులో పాల్గొన్న పరిశోధకులు కొందరు 20 సంవత్సరాలలో కొన్ని భాష లు, 10సంవత్సరాలలో కొన్ని భాషలు అంతరించి పొగల పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. జానపదులు జ్ఞాన నిదులు అని ప్రశంశించారు. సదస్సుల్లో జానపద నృత్యాలు ప్రదర్శించారు.

## 193 చెరువుల నింపడానికి ఎప్పటిలోగా భూసేకరణ చేస్తారు? ఆ రైతులకు ఎప్పట్లోగా పరిహారం చెల్లిస్తారు

### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి, పుట్టపర్తి :



ప్రజల సమస్యల పరిష్కారమే నా అజెండా అంటూ నిత్యం అసెంబ్లీలో ప్రజల సమస్యలపై గళం విప్పుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. సమస్య ఏదైనా పరిష్కారమే ఆమె లక్ష్యం. నిత్యం నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న మరుక్షణమే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు ఆమె. కులం లేదు. మతం లేదు.ప్రాంతం ఏదైనా ఈ ఎమ్మెల్యే కి నియోజవర్గ అభివృద్దే ప్రధాన అజెండా తో ముందుకు సాగుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం అంటూ ముందుకు వెళ్తున్నారు ఈ అభివృద్ధి కార్యాసాధకురాలు మన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మామ పల్లె రఘునాథ్ రెడ్డి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న అతి చిన్న వయసులోనే పుట్టపర్తి నియోజకవర్గ తొలి మహిళ శాసనసభ్యురాలుగా అడుగుపెట్టిన మరుక్షణం నుంచే అసెంబ్లీలో పలు అంశాలను ,ప్రజల సమస్యలను ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను తన అనుభవానికి మించి పలు అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో అందరూ ఔరా ఈ యువ మహిళా ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రసంగాన్ని ప్రశంసిస్తున్నారు సభలో ఉన్న సీనియర్ ప్రజాప్రతినిధులు. అంతేకాకుండా ఈ యువ మహిళాఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో వినిపిస్తున్న ప్రజా గళంపై రాష్ట్రంలో ఉన్న ప్రజలే కాకుండా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు ఈ యువ తొలి మహిళా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రసంగంపై ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ రోజు అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు 2 రిజర్వాయర్లను నిర్మించాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా వీటిని పూర్తి చేయాలంటే ముందుగా నియోజకవర్గంలో మొత్తం 1281.6 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని , కేవలం 30 ఎకరాలు మాత్రమే సేకరించారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. చెరువులను నింపాలంటే ముందుగా ప్రభుత్వం ద్వారా ఈ భూ సేకరణ చేయడానికి సుమారు 98 కోట్లు నిధులు అవసరమవుతాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు .ఈ హంద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు త్వర తగిన నీళ్లు ఇవ్వాలంటే రైతుల నుంచి భూసేకరణ చేయాల్సి ఉందని అందుకు 98 కోట్ల నిధులు కూడా అవసరమని ఎప్పటిలోగా రైతులకు నిధులు ఇస్తారు ?ఆ భూసేకరణ ఎప్పుడు పూర్తి చేస్తారో సంబంధిత మంత్రిత్వ శాఖ సమగ్రంగా వివరాలు తెలియజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా మంత్రిని కోరారు .అంతే కాకుండా మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో ఈ హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా 2, 43,600 మందికి త్రాగునీరు 10వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో చేపడుతున్న ప్రధాన ప్రాజెక్టు ఇది అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆయా చెరువులకు నీళ్లు ఇవ్వాలంటే ముందుగా డిస్ట్రిబ్యూటరీ సెక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉందని ఇందుకు(డీ పి ఆర్ )డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఏమైనా తయారు చేశారా లేదా ఎప్పటిలోగా ఇది పూర్తి చేస్తారో ప్రభుత్వం ద్వారా ప్రజలకు వెల్లడించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రిని కోరారు.

## ఆగిన ఇళ్లకు అదనపు సహాయం

ప్రజా భూమి ముద్దనూరు

గతంలో ప్రభుత్వం నుండి పేదలకుఇల్లు మంజూరై, ఇంకా పూర్తికాని ఇళ్లకు ప్రభుత్వం నుండి అదనపు సహాయం అందజేస్తున్నట్లు సంబంధిత ఇంచార్జ్ ఏ ఈ గురు రాజా ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఇందులో భాగంగా బీసీ,ఎస్సీ,లకు 50,000, ఎస్టిలకు 75000, గిరిజనులకు లక్ష రూపాయలు మంజూరుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరై ఇంకా పూర్తిగా నిర్మించుకోలేని లబ్ధిదారులు వెంటనే వారికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాన్ని తయారు చేసుకుని వారికి సంబంధించిన సచివాలయానికి వెళ్లి ఇంజనీరింగ్ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

## నారా లోకేష్ ని కలిసిన యాటగిరి రాంప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,కడప



కదిరి శ్రీమత్ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనిపట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం విజయవాడ కు వెళ్లేందుకు కడప ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ఐటి & విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిమర్యాద పూర్వకంగా టీడీపీ రాష్ట్ర బెస్త సాధికార కమిటి అధ్యక్షులు యాటగిరి రాంప్రసాద్ కలిశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677